
కె.వి.ఎస్.ఎమ్. రఘునాథ్
ఆశీస్సులతో

www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**గురువారం** జనవరి11 2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - బహళ పక్షంతిథి:అమావాస్య సా6.14 వరకువారం:గురువారం (బృహస్పతివాసరే)
నక్షత్రం:పూర్వాషాఢ సా6.50 వరకు యోగం:వ్యాఘాతం రా7.20 వరకుకరణం:నాగవ సా6.14 వరకు తదుపరి కింస్తుఘ్నం తె5.22 వరకువర్జ్యం:రా2.28 - 3.59
దుర్ముహూర్తము:ఉ10.18 - 11.02
మ2.42 - 3.26అమృతకాలం:మ2.11 - 3.43
రాహుకాలం:మ1.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 113 వైఎస్ఆర్/కడప గురువారం 11 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 113 YSR/KADAPA Thursday, 11 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వైబ్రంట్ గుజరాత్'

## సదస్సును ప్రారంభించనున్న మోదీ

గాంధీనగర్/అహ్మదాబాద్:జనవరి 10 (తరణం బ్యూరో) 10వ 'వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్'కు సర్వం సిద్ధమైంది. 133 దేశాల మంత్రులు, దౌత్యవేత్తలు, ప్రతినిధులు, ప్రముఖ కంపెనీల సీఈఓలో పాల్గొనే ఈ మూడు రోజుల సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభిస్తారు.యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్-నహ్యాన్, తూర్పు తిమోర్ అధ్యక్షుడు జోస్ రమోస్-హోర్టా, మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ నుయిసీలతో ఆయన మంగళవారం వేర్వేరుగా సమావేశమయ్యారు.ఆయా దేశాలతో సంబంధాలపై చర్చించారు. అంతకుముందు యూఏఈ అధ్యక్షునికి విమానాశ్రయంలో మోదీ స్వయంగా స్వాగతం పలికారు. ఆయనతో కలిసి సదస్సు ప్రాంగణం దాకా మోదీ రోడ్ షో జరిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈఓలు, పరిశ్రమ వర్గాల ప్రతినిధులతోనూ మోదీ భేటీ అయ్యారు. భారతదేశంలో పెట్టుబడులకు అవకాశాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి వివరించారు.డీపీ వరల్డ్ గ్రూప్ చైర్మన్, సీఈఓ సుల్తాన్ అహ్మద్ బిన్ సులేయమ్, మైక్రాన్ టెక్నాలజీ అధ్యక్షుడు, సీఈఓ సంజయ్ మెహ్రోత్రా, డియాకిన్ యూనివర్సిటీ వీసీ ఇయాన్ మార్టిన్, సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో



సుజుకీ తదితరులు వీరిలో ఉన్నారు. గాంధీనగర్‌లో 'వైబ్రాంట్ గుజరాత్ గ్లోబల్ ట్రేడ్ షో-2024'ను మోదీ ప్రారంభించారు. వైబ్రంట్ గుజరాత్ సదస్సు నేపథ్యంలో 2 లక్షల చదరపు మీటర్లలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

# నా దేశం గర్వపడేందుకు నిరంతరం శ్రమిస్తా

**: షమీ**



దిల్లీ: జనవరి 10 (తరణం బ్యూరో)దేశంలో రెండో అత్యున్నత క్రీడా పురస్కారం 'అర్జున అవార్డు'ను భారత పేస్ బౌలర్ మహమ్మద్ షమీ అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్‌లో అత్యున్నత ప్రదర్శనతోపాటు టీమ్ఇండియా క్రికెట్‌కు అందించిన సేవలకుగాను అతడికి ఈ అవార్డును కేంద్రం ప్రకటించింది.మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకొన్నాడు."ఈ క్షణం ఎంతో గర్వపడుతున్నా. రాష్ట్రపతి నన్ను ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుతో సత్కరించారు. ఈ స్థాయికి చేరుకోవడానికి సహకారం అందించినవారందరికీ ధన్యవాదాలు. కెరీర్‌లో ఎత్తుపల్లాలు చవిచూసిన సమయంలో చాలా మంది మద్దతుగా నిలిచారు. నా కోచ్, బీసీసీఐ, జట్టులోని సహచరులు, నా కుటుంబం, స్టాఫ్ పాత్ర సహకారం వెల కట్టలేనిది. ముఖ్యంగా నా అభిమానులకు ఎల్లవేళలా రుణపడి ఉంటా. నా శ్రమను గుర్తించి గొప్ప అవార్డును ప్రకటించినందుకు కృతజ్ఞతలు. దేశం గర్వపడేలా చేసేందుకు నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి నిరంతరం శ్రమిస్తా. అర్జున అవార్డులను అందుకున్న తోటి క్రీడాకారులకు శుభాకాంక్షలు" అని షమీ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు.షమీకి క్రికెటర్ల అభినందనలుషమీ అర్జున అవార్డు అందుకోవడంపై భారత ప్రస్తుత, మాజీ క్రికెటర్లు అభినందనలు తెలిపారు. 'శుభాకాంక్షలు లాలా' అని కోహ్లీ . 'కంగ్రాట్స్ బ్రదర్' అని ఇర్ఫాన్ పఠాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టారు.

# రాహుల్ గాంధీ యాత్రపై సస్పెన్స్..

## మణిపూర్ సీఎం కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ: జనవరి 10 (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభంపై సస్పెన్స్ నెలకొంది.ఈనెల 14వ తేదీ మణిపూర్ నుంచి ప్రారంభించాలనుకున్న రాహుల్ యాత్రకు అనుమతి లేనట్టు సమాచారం. అయితే, తాజాగా మణిపూర్‌లో మరోసారి హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో రాహుల్ యాత్రపై సీఎం బీరెన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు.వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని సరిహద్దు పట్టణం మోరేలో తాజాగా మరోసారి హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇండో-మయన్మార్ సరిహద్దుల్లో మణిపూర్ పోలీసులు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో మోరేలో పరిస్థితి ఉద్రిక్తకరంగా మారింది. భద్రతా బలగాలపై దాడులకు పాల్పడిన సాయుధ సిబ్బందిని పట్టుకునేందుకు అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, రాష్ట్ర పోలీసుల ఉమ్మడి ప్రయత్నం ద్వారా ప్రస్తుతం కూబింగ్ కార్యక్రమం జరుగుతోందని మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ సింగ్ తెలిపారు. ఇదే సమయంలో రాహుల్ గాంధీ యాత్రపై బీరెన్ సింగ్ స్పందించారు. రాహుల్ యాత్రకు అనుమతి అంశంలో పరిశీలనలో ఉంది. ఈ విషయంపై వివిధ భద్రతా సంస్థల నుండి నివేదికలు తీసుకుంటున్నాము. వారి నుండి నివేదికలు అందిన తర్వాత ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.మరోవైపు, రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్ర జనవరి 14న ఇంఫాల్ తూర్పు జిల్లాలోని హట్టా కాంగ్జేబుంగ్ నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఈ యాత్ర కొనసాగనుంది. 66 రోజుల ప్రయాణంలో 6,713 కిలోమీటర్లు యాత్ర కొనసాగనుంది. చివరకు భారత్ న్యాయ్ యాత్ర మార్చి 20వ తేదీన ముంబైలో ముగియనుంది. ఇక, రాహుల్ యాత్ర సందర్భంగా ఈశాన్య రాష్ట్రాల్లో స్థానిక నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఫ్లెక్సీలతో ప్రచారం ప్రారంభించారు

# ఇందిరమ్మ గ్రామ కమిటీలు:

## సీఎం రేవంత్‌రెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో సభాపతి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, ఉత్తమ్, పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: జనవరి 10 (తరణం బ్యూరో) త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు నియమిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జిల్లాలవారీగా సమావేశాల నిర్వహణలో భాగంగా మంగళవారమిక్కడ ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్గొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఇటీవలి ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ నేతలతో ఆయన సమీక్షలు జరిపారు.సభాపతి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తామని.. అవి సక్రమంగా ప్రజలకు చేరేలా చూడాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు చేయొద్దన్నారు. నిజాయతీ, నిబద్ధత ఉన్న అధికారులను నియోజకవర్గాల్లో నియమించుకోవాలని, అవినీతి అధికారులను ప్రోత్సహించేది లేదని ఆయన స్పష్టంచేశారు.అధికారులు, పోలీసుల బదిలీల్లో పైరవీలకు తావు లేదన్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రూ.10 కోట్లను కేటాయిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకు ఈ నిధుల కేటాయింపు, పనుల పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలని.. లోక్‌సభ ఎన్నికల్లో 12 స్థానాలకు తగ్గకుండా గెలిపించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతలకు సూచించారు. ఆయా జిల్లాల మంత్రులు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి చేయాల్సిన పనులపై సూచనలిచ్చారు. జిల్లాల నేతలను కూడా సలహాలు, సూచనలు అడిగారు. పలువురు జిల్లాల నేతలు మాట్లాడుతూ.. ఇప్పటికీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, డైరెక్టర్లు వంటి నామినేటెడ్ పదవుల్లో భారాస నేతలే కొనసాగుతున్నందున గ్రామస్థాయిలో వారితో సమానంగా హోదాల్లో తిరగలేకపోతున్నామని చెప్పారు. మార్కెట్ల పాలకవర్గాల పదవీకాలం పూర్తయితే వెంటనే భర్తీ చేయాలని సూచించారు.

# తిట్ల పురాణమే టికెట్లకు కొలబద్ద

అమరావతి: జనవరి 10 (తరణం బ్యూరో)పార్టీ అగ్రనాయకత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న కృష్ణా జిల్లాకు చెందిన వైకాపా సీనియర్ బీసీ నాయకుడు, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ఒకర్ని ముఖ్యమంత్రి జగన్ సోమవారం తాడేపల్లి ప్యాలెస్‌కి పిలిపించారు.నువ్వు నా మనసు చూరగొనలేదు. అందుకే నీకు ప్రాధాన్యం ఇవ్వలేదు" అని నిర్మొహమాటంగా చెప్పేశారు. సీఎం మనసు చూరగొనాలంటే... నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేయాలనో, ప్రజలకు అందుబాటులో ఉండాలనో, పార్టీ కోసం కష్టపడాలనో అనుకునేరు..! అది కాదు! జగన్ మనసు చూరగొనాలంటే చంద్రబాబును నిరంతరం బూతులు తిట్టాలట...! సీఎంను కలిసిన నాయకుడికి ఎన్నిసార్లు చెప్పినా ఆ పని చేయలేదట...! అందుకే ఆయన సీఎం మనసు చూరగొనలేదట..! జగన్ ఈ విషయం చెప్పడంతోనే ఆగలేదు. ఉచ్చనీచాలు లేకుండా ప్రతిపక్ష నాయకులపై విరుచుకుపడే అదే సామాజికవర్గానికి చెందిన నెల్లూరు జిల్లాలోని ఒక మాజీ మంత్రిని ఉదాహరణగా చూపిస్తూ... "అతను చూడు నా మనసు ఎలా చూరగొన్నాడో" అని పేర్కొన్నారు. అందుకే ఆ మాజీ మంత్రి యువకుడైనా ప్రాధాన్యం ఇస్తున్నట్టుగా చెప్పారు. సీఎం చెప్పింది విన్నాక ఆ సీనియర్ నాయకుడి నోట మాట రాలేదు. ప్రతిపక్ష నాయకుల్ని నోటికొచ్చినట్టు తిట్టడం తనవల్ల కాదని, అలా తిడితేనే పార్టీ బలోపేతం అవుతుందనుకోవడం సరికాదని జగన్‌కు వివరించే ప్రయత్నం చేశారు. ఆయన ప్రసన్నం కాకపోవడంతో... ముఖ్యమంత్రి మనసు రంజింపజేయడం తనవల్ల కాదని ఆ నాయకుడు ఒక దండం పెట్టి బయటకొచ్చేశారు.ఇదెక్కడి క్షుద్ర రాజకీయం...!రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో విపరీత పోకడలు మొదలయ్యాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భ శత్రువుల్లా చూడటం, వారిని వైకాపా నాయకులతో పత్రికల్లో రాయలేని రీతిలో తిట్టించడాన్ని వైకాపా అగ్రనాయకత్వం ఒక విధానంగా అమలుచేస్తోంది. పార్టీ అధినేత మనసెరిగిన కొందరు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి స్థాయిని, హోదాను మర్చిపోయి, శాసనసభలో ఉన్నామా, బహిరంగ సభలో మాట్లాడుతున్నామా... అన్నది చూసుకోకుండా ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని దారుణమైన బూతులు తిట్టడం పరిపాటిగా మారింది. మరీ ముఖ్యంగా చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను బూతులు తిట్టాల్సిందిగా వైకాపా నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం పదే పదే నిర్దేశిస్తూ వచ్చింది. వారేం మాట్లాడాలో, ఎవర్ని ఎలా తిట్టాలో కూడా ముఖ్యమంత్రి కార్యాలయమే చెబుతోంది. సీఎం కార్యాలయంలోని ప్రత్యేక విభాగం నుంచే మొత్తం స్క్రిప్ట్ వెళ్తోంది. జగన్ మనసు బాగా చూరగొన్నవారిలో దాన్ని పర్యవేక్షిస్తున్న



వ్యక్తీ ఉన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రితో పాటు, ప్రస్తుతం కృష్ణా జిల్లాకు చెందిన ఇద్దరు మాజీ మంత్రులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మరో మాజీ మంత్రి, ఇద్దరు ముగ్గురు ప్రస్తుత మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలు ఆ స్క్రిప్ట్‌ని తూచ తప్పక అనుసరిస్తూ, బూతులు తిట్టే విద్యలో ఆరితేరిపోయారు. ఫలానా నాయకుణ్ని తిట్టాలని 'స్క్రిప్ట్' వచ్చిందే తడవు... మరో ఆలోచనే లేకుండా బూతుల పంచాంగం మొదలుపెడతారు. రాజకీయాలతో సంబంధం లేని ప్రతిపక్ష నాయకుల కుటుంబసభ్యులపైనా పరుషపదజాలం ప్రయోగించే స్థాయికి వారి పైత్యం చేరిపోయింది.ఆ మాజీ మంత్రి ఆదర్శమటమంత్రి హోదాలో ఉండి, శాసనసభలో పదే పదే అసభ్య పదజాలాన్ని ప్రయోగిస్తూ, విపక్ష నాయకుల్ని ఉద్దేశించి అభ్యంతరకరంగా సంజ్ఞలు చేస్తూ, 'బుల్లెట్ దిగిందా లేదా?' వంటి సినిమా డైలాగ్‌లు చెబుతూ... సభా మర్యాదనూ పాటించకుండా చెలరేగిపోయిన ఒక మాజీ మంత్రి తన మనసు చూరగొన్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మిగతా నాయకులకు ముఖ్యమంత్రి చెబుతున్నారంటే అంతకంటే ఆశ్చర్యం ఏముంటుంది? జగన్ ఆ విషయాన్ని పార్టీ నాయకులకు చెప్పడమే కాదు.. ఆచరణలోనూ చూపిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల నాయకుల్ని బూతులు తిట్టినవారికే తాజాగా నియోజకవర్గ సమన్వయకర్తల నియామకంలో ప్రాధాన్యమిస్తున్నారు. విపక్ష నేతల్ని బూతులు తిట్టించాలన్న ఉన్మాదం ఏ స్థాయికి చేరిపోయిందంటే... అలా తిడితేనే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తామంటూ ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీకి పార్టీ అగ్రనాయకత్వం సందేశం పంపించింది. వైకాపా రాష్ట్ర రాజకీయాల్ని ఎంత దురవస్థలోకి నెట్టేస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనం.

# టెన్షన్ పెడుతున్న జేఎన్-1 వేరియంట్.

## . భారీగా కేసులు..

ఢిల్లీ: జనవరి 10 (తరణం బ్యూరో)దేశంలో కోవిడ్-19 సబ్ వేరియంట్ జేఎన్-1 తీవ్ర కలకలం సృష్టిస్తోంది. క్రమంగా పాజిటివ్ కేసుల్లో పెరుగుదల నమోదవుతోంది. మొత్తం 12 రాష్ట్రాల్లో కలిపి 819 జేఎన్-1 వేరియంట్ కేసులు నమోదైనట్లు మంగళవారం కేంద్రం తెలిపింది.ఇదే సమయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ఇక, జేఎన్-1 కేసులు అత్యధికంగా మహారాష్ట్రలో 250, ఆ తర్వాత కర్ణాటకలో 199, కేరళలో 148 కేసులు వెలుగులోకి వచ్చినట్లు వివరించింది. అదే సమయంలో కొత్తగా 475 కోవిడ్ కేసులు నమోదైనట్లు పేర్కొంది. యాక్టివ్ కేసుల సంఖ్య 3,919కి చేరాయని తెలిపింది. 24 గంటల వ్యవధిలో కర్ణాటకలో ముగ్గురు, ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు, అస్సాంలో ఒక కోవిడ్ బాధితుడు చనిపోయినట్లు పేర్కొంది.కర్ణాటక గవర్నర్‌కు కరోనాఇదిలా ఉండగా కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్‌కు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణయింది. ఆయన కోలుకునే వరకు అన్ని కార్యక్రమాలను రద్దు చేసినట్లు రాజ్‌భవన్ మంగళవారం తెలిపింది. ఆయన రాజ్‌భవన్‌లోనే క్వారంటైన్‌లో ఉన్నారని, చికిత్స అవసరం లేదని వైద్యులు సూచించినట్లు తెలిపారు

# తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలి

### - ఏఐవైఎఫ్ డిమాండ్




(అనకాపల్లి.జనవరి10, తరణం ప్రతినిధి)స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్లో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి కి నేలాభిషేకం జరిగింది,ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కన్నబాబు వియ్యపురాజు మాట్లాడుతూ తక్షణమే మెగా డీఎస్సీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని నెహ్రూ చౌక్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి కి నీలాభిషేకం చేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చెల్లిని జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేశారని ఎద్దేవా చేశారు,ఇప్పటికైనా మెగా డీఎస్సీ విడుదల చేసి తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు,అనకాపల్లి జిల్లా అనకాపల్లి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఈ రాష్ట్రానికి ఐటీ మినిస్టర్ గా ఉన్నటువంటి గుడివాడ అమర్నాథ్ ఈ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పించడంలో విఫలం చెందారని ఉద్యోగాల మాట మరిచి టిక్కెట్ కోసం పాకలాడుతూ గుడ్డు ఎక్కడ పెట్టాలో నెత్తుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నారని హేళన చేశారు,తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని లేనిపక్షంలో నిరుద్యోగ యువతీ యువకులతో విద్యా యువజన సంఘాలతో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో రేఖ సంతోష్,బర్నికాన సాయి,బోరా రాజేష్,ఉమ్మి సతీష్ ,శ్యా మ్, శ్రీను,రమేష్,శ్రీకాంత్,పరమేష్ ,లక్ష్మి శాంతి,కుమారి,పద్మ , ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడాపోటీల్లో రాణించాలి..

### వైసిపి కన్వీనర్ మన్నావరపు రవి కుమార్





నెల్లూరు జనవరి 10(తరణం బ్యూరో )సైదాపురంలోని రాపూరు రోడ్డు ప్రాంతంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు అట్టహాసంగా మొదలయ్యాయి.మండల స్థాయిలో ఏర్పాటుచేసిన ఈ క్రీడా పోటీలను వైకాపా మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, సర్పంచి శారద తదితరులు ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత యువత ఉత్సాహంగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గురించి మన్నారపు రవికుమార్ మాట్లాడారు.ఈ క్రీడా పోటీల్లో ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఉప తహసిల్దార్ అనూరాధ,పీడీ రమేష్, ఎం.ఈ.వోలు, నాయకులు ప్రసాద్ రాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రోన్ చేసే పిచికారి యంత్రం..

### శివ కుమార్..
### వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి





నెల్లూరు జనవరి 10(తరణం బ్యూరో )కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ప్రత్యేకాధికారి శివకుమార్ తదితరులు సూచించారు. సైదాపురం మండలంలోని చాగణం గ్రామ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి హైమావతి,ఎపిఎం రాధ, సర్పంచి పెంచలయ్య, బిజెపి మండలాధ్యక్షుడు చాంద్ ఖాసిం,నాయకులు చంద్రారెడ్డి, గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు పార్ధ సారది. వ్యవసాయ సహాయకులు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డు సచివాలయం లో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం.

### అంబేద్కర్ చిత్ర పటానికి నివాళి.
### వార్డు కౌన్సిలర్ షేక్ షబానా, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.



మదనపల్లె జనవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం లో భాగంగా మదనపల్లె మునిసిపాలిటీ 14 వార్డు సచివాలయం నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లు వేసి వార్డు కౌన్సిలర్ షేక్ షబానా, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా లు నివాళులు అర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ అస్మత్ జాన్, రమా దేవి, యుసఫ్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, రఫీ, యర్రం రెడ్డి లు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం బాటలో అందరూ నడుచుకుంటామని సూచిస్తూ ఫ్లెక్సీ పై మార్కర్ తో సంతకం చేయడము జరిగిందన్నారు. అదే విధంగా ఈ నెల 19వ తేది న ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో అందులో పాల్గొనడానికి సచివాలయం నుంచి 5 మందిని ఎంపిక చేసి మరియు వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అందిస్తామని చాటుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సమాజంలోని అన్ని కులాలకు మతాలకు వర్గాలకు సామాజిక న్యాయం అమలుకు పెద్ద పీఠ చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి ని ప్రతిబింబించేలా జరుగుతున్న విగ్రహావిష్కరణ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కేవలం గ్రూప్ 2 నోటిఫికేషన్ మాత్రమే ప్రభుత్వం విడుదల చేయడం యువతని మోసం చేయడమే.

### మదనపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ.



మదనపల్లి జనవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్రంలో యువత, అంగన్వాడీ మరియు మునిసిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని మదనపల్లె నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ డిమాండ్ చేశారు. మదనపల్లి పట్టణం రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు బుధవారం జాబ్ క్యాలెండర్ పై రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు నాదెండ్ల అరుణ్ తేజ మాట్లాడుతూ కేవలం గ్రూప్ 2 నోటిఫికేషన్ మాత్రం విడుదల చేసి రాష్ట్రంలో యువతని మోసం చేస్తున్నారన్నారని ఆక్షేపించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. మోసపూరిత వాగ్దానాలలో భాగంగా ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతను విద్యార్థులను నమ్మించి ప్రచారంలో అడ్డగోలు హామీలిచ్చి అధికార పీఠం ఎక్కగానే హామీలను గాలి కొదిలేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మోసం చేయడానికి మళ్ళీ సిద్దపడ్డాడున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ప్రధానకార్యదర్శి అయూబ్ భాషా , తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ భావజాన్, ప్రణయ్ రాయల్, శివ కృష్ణ, శివకుమార్, రఘు, బొగ్గు భాస్కర్, నజీబ్ తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె.

### ఒంటి కాలిపై నిలబడి తమ నిరసనను తెలిపిన మున్సిపల్ కార్మికులు.



బద్వేలు జనవరి 10 తరణం ప్రతినిధి జగనన్న హామీలను అమలు చేయాలని కోరుతూ... మున్సిపల్ కార్మికులు చేస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె ఒంటి కాలిపై నిలబడి మున్సిపల్ కార్మికులు బుధవారం తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ.... చర్చల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఈరోజు జరుగుతున్న చర్చలను కార్మికులకు అనుకూలంగా జరిపి సమ్మెను నివారించాలని సమాన పనికి- సమాన వేతనం అమలు జరిపి కనీస వేతనం 26,000/- ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న పట్టణాల జనాభా, విస్తీర్ణం దృష్ట్యా కార్మికులను పెంచాలని, కోవిడ్- 19 అదనపు పారిశుద్ధ్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, వర్కింగ్ అధ్యక్షులు దియ్యాల హరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు యూనియన్ పట్టణ నాయకులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, నాగారపు సత్యరాజు,నేలటూరి పాలయ్య, ఇండ్ల చంద్రశేఖర్,పద్మిశెట్టి రామయ్య,తేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం అభివృద్ధి కోసం మంజూరు చేసే నిధులను రాష్ట్రం దారి మళ్లిస్తోంది.

### వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ కి పరాభవం తప్పదు.
### బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు.




మదనపల్లె జనవరి 10, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, కృష్ణయ్య వర్మలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర అభివృద్ధి కోసం మంజూరు చేసే నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రక్కదోవ పట్టిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తామని, మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామనే హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వైకాపా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి సొంత ప్రయోజనాల కోసం వెంపర్లాడుతున్నారని విమర్శించారు. రాజంపేటకు రెండుసార్లు ఎంపీగా పనిచేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. దీనిపై చర్చకు ఎంపీ సిద్ధమా అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని చూసి కాదు మమ్మల్ని చూసి ఓట్లు వేయాలని ఆ పార్టీ నేతలు స్థానిక ఓటర్లను బ్రతిమాలాడే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి తగ్గించడం లేదని, వచ్చిన ఆదాయంతో అభివృద్ధి చేయడం లేదన్నారు. వైకాపా విధానాలతో ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వ చొరవేనన్నారు. దేశ ప్రజలు మోడీ పాలనను కోరు కుంటున్నారని, ఈ ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏపీతోపాటు అన్ని రాష్ట్రాల్లో విజయం సాధించి,కేంద్రంలో మూడోసారి అధికారం చేపడతామని ఆయన ధీమా చేశారు.

# 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి కాయం



**వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారు**
**ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు**
**నారా లోకేష్ రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్రలో**
**సూర్యనారాయణ రెడ్డి అత్యంత కీలకం**
**బద్వేలు తెలుగుదేశం సీనియర్ నాయకుడు**
**ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి**
**సూర్యనారాయణ రెడ్డి**

బద్వేలు జనవరి 10 తరణం ప్రతినిధి2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ కేతనం ఎగురవేయడం ఖాయమని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ధీమా వ్యక్తపరిచారు బద్వేలు నియోజవర్గం అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ సూర్య నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీలో చాలాకాలంగా ఉన్నారు ఆ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు ఇటీవల పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి జరిపిన పాదయాత్రలో అట్లూరు మండలంలో అన్ని తానై చూసుకున్నారు ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు వైకాపా ఐదు సంవత్సరాల సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలనుముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు ఆయన ఆరోపించారు మరో రెండు మూడు నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు వస్తాయని బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరిపిన పాదయాత్ర తాజాగా పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో జరిపిన పాదయాత్ర కు ప్రజల ఆశీస్సులు పుష్కలంగా లభించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు నిరుద్యోగులకు భృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రోజుల్లో ఇలాంటి పథకాలు అందడం లేదన్నారు పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఉ దాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు ఆయన ఆరోపించారు అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసుగు చెంది ఉన్నారని తెలిపారు క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 85 శాతం మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉ ంది కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఇక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయినట్టు తెలిపారు ఈసారి జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని మంచూరి సూర్యనారాయణ రెడ్డి పూర్తి ధీమా కనపరిచారు

# ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క రక్తదానానికే ..

**జాయింట్ కలెక్టర్ కుర్మానాద్**
**జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ**
**మేయర్ స్రవంతి**





నెల్లూరు, జనవరి 10(తరణం బ్యూరో )అన్నిదానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఎన్‌జివో హోంలో జిల్లా యంత్రాంగం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మేయర్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని అంబేద్కర్ స్ఫూర్తి దశదిశలా చాటేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా వుందన్నారు.సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మూడోరోజు జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. అంబేద్కర్ సేవలకు మనం ఇచ్చే నిజమైన నివాళి సేవా కార్యాక్రమాలు నిర్వహించడమేనని జేసీ ఈ సందర్భంగా చెప్పారు. నగర మేయర్ పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ సామాజిక సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విజయవాడ నలువైపులా ఏ దిక్కున చూసిన కనపడేలా 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు రూపాన్ని ఏర్పాటు చేయడంతో ఆ విగ్రహాన్ని చూసిన వెంటనే మనసులో ఆయన స్ఫూర్తి, దేశానికి చేసిన సేవలు గుర్తువస్తాయన్నారు. ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా భావితరాలకు ఆయన స్ఫూర్తి తెలిసేలా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఫ్లెక్సీలో సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ

**- జే. బి. వి. ఎస్. ది ప్రిజర్వేర సేవ సమితి**




కడప జనవరి 10(తరణం బ్యూరో)ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకుంటే చికిత్స సమయంలో సులభమవుతుంది అని జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు అన్నారు. జే. బి. వి. ఎస్. ది ప్రిజర్వేర సేవ సమితి ఆధ్వరయంలో స్వామీ వివేకనంద జయంతి సందర్భంగా స్థానిక జూనియర్ బాలికల కళాశాల లో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ లో బాగంగా రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూప్ ను తెలుసుకోవాలని అల తెలిసినట్లు అయితే తమ గుర్తింపు కార్డు మీద మరియు సామాజిక మధ్యమలైన ఫేస్ బుక్, వాట్సప్,ట్విట్టర్ ప్రొఫైల్ లో తమ రక్త గ్రూప్ ను నమోదు చేసుకున్నట్లుయితే అస్వస్థలో ఉన్న వారికి సహాయంగా ఉంటుంది అనారు మరియూ ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ గురించి మాట్లాడుతూ రక్తదానం, మెడికల్ క్యాంప్స్, మెడిసిన్ డొనేషన్స్, హైజిన్, రక్త నిర్ధారణ, ఇంకా ఆరోగ్యానికి సంబంధించిన క్యాంపైన్స్ రాలీస్ లాంటి కార్యక్రమాలు చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని చెపి ఈ రక్త నిర్ధారణ కార్యక్రమంలో సహకారాన్ని అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ.ఆర్.సి.ఎస్ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ వారి వారి రక్త గ్రూపులను తెలుసుకొని సంఘటన పరిస్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడంలో వచ్చే ఆనందం మరి దేంట్లో రాదు అని అన్నారు , ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అయేషా,సిరిచందన, ప్రవలికా, మునివర్ధన్,అశోక్,నారాయణ, సూహెబ్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కు వినియోగం దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం

**- కడప జిల్లా కన్వీనర్అభిలాష్(ఏబీవీపీ)**



కడప జనవరి 10 ( తరణం బ్యూరో)రానున్న సార్వత్రిక ఎన్నికల లో గురించి ఏబీవీపీ విద్యార్థి నాయకుడు కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ దేశ సార్వత్రిక ఎన్నికలు వచ్చే మూడు నెలల్లో జరగబోతున్నాయనేది మనందరికీ అవగతమే. ప్రతి పౌరుడు సమాజం పై తనకున్న బాధ్యతను "ఓటు" రూపంలో చాటుకోవలసిన సమయం ఎన్నికల రూపంలో రానే వస్తోంది. ఒక్క ఓటు దేశ భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దుతుందో గత చరిత్రపై కాస్తోకూస్తో అవగాహన ఉన్న ప్రతి పౌరుడికి తెలుసు. ఏ ఎన్నికలోనైనా పౌరులు మొదటిసారి వేసే ఓట్లకి అధిక ప్రాధాన్యం ఉంటుంది.సమాజ దశ దిశ నిర్దేశించేది అవే. గత ఎన్నికల అంకెలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది.గత నవంబర్ లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో 60 లక్షలకు పైగా మొదటిసారి వేసిన ఓట్లు నమోదు కావడం విశేషం.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కనీసం రెండు కోట్లకు పైగా నమోదయ్యే అవకాశం ఉంది. అయితే యువతలో ఎన్నికల పై ఆసక్తి రోజురోజుకీ తగ్గుతోండటం విచారించదగినది.దీనికి కారణం ప్రజాస్వామ్యంలో ఓటు శక్తి గురించి యువతకు అవగాహన లేకపోవడమే.గతంలో ప్రతి యూనివర్సిటీలో విద్యార్థి సంఘ ఎన్నికలు జరగడం కారణంగా ప్రతి విద్యార్థికి "ఓటు" విలువ తెలిసేది. దురదృష్టవశాత్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాల్లో కొన్ని దశాబ్దాలుగా విద్యార్థి ఎన్నికలు జరగకపోవడం వల్ల విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన లేని ఏర్పడింది. ప్రభుత్వాలు ఈ విషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి విద్యార్థి తమ మొదటి ఓటును వినియోగించుకొని దేశ భవిష్యత్తులో, సామాజిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

# టిడిపి నేత కుప్పాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



సిద్ధవటం జనవరి 10(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఉమ్మడి కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆకురోపల్లి,నిర్మలగిరి కాలనీ, గంగానగర్, కుమ్మరినాయుని పల్లి గ్రామాలకు చెందిన సుమారు 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్సి రామచంద్రయ్య హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారుఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు వైసీపీ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని తెలిపారు. కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పండగ సంతోషంగా జరుపుకోవాలని పేదలకు నిత్యావసర పంపిణీ చేశామని తెలిపారు గత 12 సంవత్సరాలు గా పేదలకు నిత్యావసర వస్తువులు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి నేతలు బత్యాల చెంగల్రాయుడు బాలి శెట్టి హరిప్రసాద్,దుర్గా ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, గంటా నరహరి సతీమణి చైత్ర, దశరధరామ నాయుడు గంజి సుబ్బరాయుడు నాగముని రెడ్డి డాక్టర్ వీరభద్రుడు బొబ్బిలి రాయుడు అతికారి కృష్ణ అతికారి దినేష్ రాజా నాయుడు అయప్ప నాయుడు నాగభూషణ నాయుడు జింక శివ రాంమోహన్ నాయుడు కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పండగ జరుపుకోవాలని పేదలకు నిత్యావసర పంపిణీ చేశామని తెలిపారు కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు కార్యక్రమంలో టిడిపి నేతలు బత్యాల చెంగల్రాయుడు బాలి శెట్టి హరిప్రసాద్,దుర్గా ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, గంటా నరహరి సతీమణి చైత్ర, దశరధరామ నాయుడు గంజి సుబ్బరాయుడు నాగముని రెడ్డి డాక్టర్ వీరభద్రుడు బొబ్బిలి రాయుడు అతికారి కృష్ణ అతికారి దినేష్ రాజా నాయుడు అయప్ప నాయుడు నాగభూషణ నాయుడు జింక శివ రాంమోహన్ నాయుడు కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 16వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె




రాజంపేట జనవరి 10 (తరణం ప్రతినిధి)మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి 16వ రోజుకు బుధవారం రాజంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 16 రోజున సమ్మెలో భాగంగా ప్రభుత్వం చర్చలకు పిలవడం జరిగిందన్నారు. చర్చలు ఫలించాలని, మా న్యాయమైన డిమాండ్లను అమలు చేస్తారని ఆశించడం జరుగుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం, రెగ్యులర్ చేయాలని ప్రధాన డిమాండ్లు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఓబయ్య, ప్రసాద్ , లక్ష్మీదేవి సాలమ్మ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గొబ్బెమ్మలు తడుతూ అంగన్వాడీలు వినూత్న నిరసన



రాజంపేట. జనవరి. 10 (తరుణం ప్రతినిధి) తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 30వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా బుధవారం రాజంపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు గొబ్బెమ్మలను పూజిస్తూ, తడుతూ తల్లి నువ్వైనా మా మొర ఆలకించి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినూత్నంగా వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా నైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జోత్స్న, స్వర్ణ ,మాధవి తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల చట్టము, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు




కడప, జనవరి 10( తరణం ప్రతినిధి )కడప నగరం ఏడు రోడ్ల కూడలి నందు గల నేక్ నామ్ కళాక్షేత్రం నందు దాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన నాబార్డ్ గ్రామీణ మేల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి - ఎస్.బాబా ఫక్రుద్దీన్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 2019, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ మరియు నల్సా పథకముల గురించివివరించినారు. ఈ కార్యక్రమంలో దాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఓబుల్ దాస్, గిరిజన కోఆపరేటివ్ మార్కెటింగ్ కార్పొరేషన్ కడప జిల్లా మేనేజర్ రమణారెడ్డి, పారా లీగల్ వాలంటరీ జె.సురేష్ సహాయం మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లు ఎలాంటి భయాలకు లొంగకుండా ధైర్యం గా ముందుకు వెళ్లాలి

## తెలుగుదేశం పార్టీ తరపున సంపూర్ణ మద్దతుగా నిలుస్తాం
## రాజంపేటతెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం




అన్నమయ్య జనవరి 10 (తరణం బ్యూరో)వైసిపి ప్రభుత్వం చేసే ఎలాంటి భయాలకు లొంగకుండా అంగన్వాడీ వర్కర్లు ధైర్యంగా ముందుకు వెళ్లాలనితెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ దగ్గర అంగన్వాడీలు వేతనాల పెంపు కోసం గత 30 రోజుల నుండి చేస్తున్న ధర్నాకు ఆయన సంఘీ భావం తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద ఎస్మా ప్రయోగించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు మీకు మా తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సహకారంతో మద్దతు గా నిలుస్తామన్నారు . మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ న్యాయమైన కోరికలు నెరవేర్చడానికి నా వంతు సహకారం అందిస్తానని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ,టిడి పి కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు .

# అట్టహాసంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

## యువతకి క్రీడలతోనే మానసిక ఉల్లాసం
## టీడి పి పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జనవరి 10 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం,వీరబల్లి మండలం,సానిపాయి గ్రామంలో పర్యటిస్తూ సంక్రాంతి సంబరాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై టోర్నమెంట్ ను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభ కనబరచడం అభినందనీయమని క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు కీలక పాత్ర పోషించాలని, గెలుపోటములు సంబంధం లేకుండా క్రికెట్లో ఉ త్తమ ఆటతీరు ప్రదర్శించాలని చమర్తి జగన్ మోహన్ రాజు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. అదేవిధంగా గ్రామంలో పర్యటించిన జగన్ మోహన్ రాజుకి బాణాసంచా కాలుస్తూ,శాలవాలు పూల బొకే లతో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు,మాజీ సర్పంచ్ వెంకటరమణ,మండల బీసీ నాయకులు జయరాం యాదవ్, మైనారిటీ నాయకులు కాలేషా, చలపతి నాయుడు,మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ ,భాస్కర్ రాజు,ఆంజనేయులు రెడ్డి,నాగసుబ్బయ్య నాయుడు,వెంకటేష్, వెంకటయ్య,ఐటీడీపీ పవన్ కుమార్,జీవన్, అంజనేయులు,తులసి నాగేంద్ర,వెంకటేష్ యాదవ్,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట జనవరి. 10 (తరణం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అని మండిపడ్డారు. నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం 25 లక్షల ఇల్లు ఇస్తే ఇంతవరకు దాంట్లో ఒక 20 శాతం కూడా పూర్తి చేయలేక పోయాదని, ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గ్రామాల్లో ఇల్లు లేక పేద ప్రజలు ఇప్పటికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల అవకతవకలు కు పాల్పడుతుందని, స్థానిక సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీ తో కలిసి కుమ్మక్కై ఓటర్ల జాబితాలో అడ్డు అదుపు లేకుండా దొంగ ఓట్లకు ఎక్కించుకోవడానికి, ఉన్న ఓటర్లను తొలగిస్తూ పూర్తిగా ఓటర్ల అవకతవకలకు పాల్పడుతుందని, దీన్ని ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించి అర్హులైన అందరికీ ఓటు కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి మరో మూడు నెలల్లో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపండి..

## ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటరత్నం



నెల్లూరు జనవరి 10(తరణం బ్యూరో )యువత ప్రేమ మోజులో పడి బలవన్మరణానికి పాల్పడుతున్నారు...ప్రధానంగా తల్లిదండ్రుల శ్రద్ధ లేకపోవడం, అధికారులు అవగాహన కలిగించకపోతుండడంతో ఈ పరిస్దితులు నెలకొన్నాయి...ఏ రోజు పత్రికల్లో చూసినా...ఏదొక చోట యువతీ,యువకులు మృతి చెందారన్న వార్తలు వస్తున్నాయి..అయినప్పటికీ తల్లిదండ్రులు మారడం లేదనే చెప్పవచ్చు...ఇటీవల కాలంలో నెల్లూరు జిల్లాలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలు...తమ పిల్లలు కళాశాలలు,పాఠశాలలకు వెళుతున్నారనే తల్లిదండ్రులు చూస్తున్నారు కానీ..వారు అక్కడ ఎవరితో తిరుగుతున్నారు..ప్రేమ వ్యవహారాలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీసిన సందర్భాలు లేకపోవడంతో పిల్లలు సినిమాల మోజులో పడి ప్రేమించడం, విఫలమైతే బలవన్మరణానికి పాల్పడుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు..ఈ క్రమంలో భాగంగా పొదలకూరు, నెల్లూరు, గూడూరు, సైదాపురం మండలాల్లో గతంలో ప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.యువతీ,యువకుల నడవడికపై మానవ హక్కుల పరిరక్షణ సంస్ద ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్నం తిరుపతి జిల్లా గూడూరు,నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా నక్కా వెంకటరత్నం మీడియాతో మాట్లాడుతూ...తమ పిల్లలను బయటకు పంపితే వారు ఏమి చేస్తున్నారు...ఎవరితో స్నేహంగా ఉంటున్నారు అన్న విషయాలు ప్రతి రోజూ తల్లిదండ్రులు ఆరా తీయాలన్నారు.అప్పుడే పిల్లల్లో క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు.అలాగే పాఠశాలలు,కళాశాలల్లో ఐ సి డి సి, మహిళా మండలాలు కూడా విద్యార్దులకు అవగాహన కలిగించాలన్నారు.కేవలం చదువుకే పరిమితం కాకూడదని, తల్లిదండ్రులు సెల్ ఫోన్లు ఇవ్వడంతో పిల్లలు చిన్నతనంలోనే చెడిపోతున్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సమాజం గురించి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వివరించారు.

# టిడిపి సభ్యత్వం ఉన్న ప్రతిఒక్కరికీ 10లక్షల ఉచిత భీమా

- కమలాపురంలో గెలుపు గుర్రానికే టిక్కెట్ ఇవ్వాలి
- ఆహ్వానిస్తే టిడిపి రాకదలిరా సభకు హాజరవుతా
- టిడిపి గెలుపు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తా
- టిక్కెట్ ప్రకటించిన తరువాత ఇంఛార్జ్ పై మాట్లాడతా
- టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ



కమలాపురం, జనవరి,10(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వం కలిగి పార్టీని అమ్ముకున్న వారికి కాకుండా పార్టీని నమ్ముకున్న ప్రతీ ఒక్కరికీ ఉచితంగా 10లక్షల ఉచిత భీమా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నానని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ...కమలాపురంలో టిడిపి అధిష్టానం గెలిచే గెలుపు గుర్రానికే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా కమలాపురం నియోజకవర్గంలో టిడిపి అధిష్టానం పార్టీ కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉన్న నాయకునికి టిక్కెట్ కేటాయిస్తే వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో తాను తన అనుచరులు పని చేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన కమలాపురంలో నిర్వహించే రా. కదలిరా బహిరంగ సభకు సమాచారమిచ్చి ఆహ్వానిస్తే ఖచ్చితంగాహాజరవుతానన్నారు. ప్రస్తుత టిడిపి ఇంఛార్జ్ గురించి టిడిపి అధిష్టానం టిక్కెట్లు కేటాయించిన తరువాత మాట్లాడతానన్నారు.

# ఆర్ ఎస్ యు రాష్ట్రఅధ్యక్షుడుగా వెనుతుర్ల రవిశంకర్ రెడ్డి ఎన్నిక



కడప, చిన్న చౌక్, జనవరి -10-(తరణం విలేఖరి)-కడపనగరంలో రెండురోజులపాటు జరిగిన రేవల్యూషనరి విద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు)9వ రాష్ట్ర మహాసభల చివరిరోజు 12 మందితో రాష్ట్రకార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రఅధ్యక్షులుగా ఎన్నికైన రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉ ందనితెలిపారు. గ్రామీణప్రాంతాల్లో పాఠశాలలు మూసివేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ లు ఉన్న గురుకులాలలో కస్తూర్బా పాఠశాలలో అధ్యాపక పోస్టులు భర్తీచేయకపోవడం పెరిగినధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడము నెలలుతరబడి మెస్ చార్జీలు విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. పీజీ కళాశాలలకు ఇవ్వాల్సిన పాతబకాయిలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెగా డియసి విడుదల చేసి బిఈడి చదివిన అభ్యర్థులను ఆదుకోవాలని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రకరకాల కోర్సులో పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్న ప్రభుత్వం అధికారులు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారనిఎద్దేవ చేశారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, విభజన హామీల సాధన కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, ఆర్ ఎస్ యు పోరాటాలు కొనసాగిస్తామనితెలిపారు.

ఆర్ ఎస్ యు రాష్ట్ర నూతన కమిటీ వివరాలు- రాష్ట్రఅధ్యక్షులుగా రవిశంకర్ రెడ్డి (కడప ), రాష్ట్రకార్యదర్శిగా శ్రీధర్ ( కర్నూల్), రాష్ట్రఉపాధ్యక్షులుగా ప్రశాంత్( అన్నమయ్య జిల్లా ), రాష్ట్ర సహాయకార్యదర్శిగా నాగరాజు( ప్రకాశం జిల్లా), రాష్ట్ర కోశాధికారిగా క్రిష్ణారెడ్డి ( చిత్తూరు), రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా... రాజు ( గుంటూరు జిల్లా), మునిరెడ్డి ( నెల్లూరు జిల్లా), అవినాష్ ( ప్రకాశం జిల్లా), చరణ్ ( సత్య సాయి జిల్లా ), మణికంఠ ( కర్నూలు జిల్లా), చెన్నకేశవరెడ్డి (కడప జిల్లా), భీమేష్ ( అనంతపురం జిల్లా)(12మంది).

# ఏపీ ప్రభుత్వానికి హై కోర్టు నోటీసులు




కడప జనవరి 10 (తరణంవిలేకరి) ప్రభుత్వం. ఇచ్చే సర్టిఫికేట్ పై సీఎం జగన్ బొమ్మ నవరత్నాల కార్యక్రమం ప్రింట్ చేయడంపై ప్రభుత్వానికి హై కోర్టు నోటీసులు ఇచ్చింది. సర్టిఫికెట్లపై సీఎం బొమ్మలు వేయడాన్ని సవాల్ చేస్తూ అమరావతి బహుజన జేఏసీ చైర్మన్ పోతుల బలకోటయ్య హైకోర్టులో ఫిటిషన్ వేశారు. దీనిపై బుధవారం న్యాయస్థానం విచారణ జరిపింది. పిటీషనర్ తరపున సీనియర్ కౌన్సెల్ వైవి రవి ప్రసాద్, ఉ మేష్ చంద్ర వాదనలు వినిపించారు. కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లపై సీఎం జగన్ బొమ్మ, నవరత్నాల కార్యక్రమం ప్రింట్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సర్టిఫికెట్లపై కేవలం జాతీయ చిహ్నం, లేదా రాష్ట్ర ఎంబ్లామ్ మాత్రమే ఉండాలని న్యాయవాదులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో నిబంధనలకు ఇది పూర్తి విరుద్ధమని అన్నారు. సర్టిఫికెట్లు తీసుకునే ప్రజలను ప్రభావితం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వాదనలువిన్న అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గ్రామ వార్డ్ సచివాలయం ప్రిన్సిపుల్ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ.. తదుపరి కేసు విచారణ వాయిదా వేసింది.

11.01_Thur-Tharanam 1-8.qxd 10-01-2024 21:11 Page 5



# క్యాస సంతోష్ కుమార్ ను సన్మానించిన నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్

నిర్మల్ జనవరి 10(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లాలో మంగళవారము సాయంత్రం నిర్మల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ప్రచురించిన నిర్మల్ జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకావిష్కరణ కార్యక్రమం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధ్వర్యంలో జరిగిందినిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన కవి, రచయిత, సాహితీ కిరణం, గురుబ్రహ్మ పునస్కార గ్రహీత, తెలుగు భాషో పాధ్యాయులు, క్యాస సంతోష్ కుమార్ ను నిర్మల్ జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహమ్మద్ ప్రశంసా పత్రము అందించి సన్మానించారు.నిర్మల్ జిల్లా సమగ్ర స్వరూపం అనే చారిత్రక గ్రంథంలో భాగస్వాములై నిర్మల్ జిల్లా జానపద కళారూపాలు అనే అంశంపై వ్యాసం అందించి చరిత్రాత్మక గ్రంథ రచనలో భాగస్వాములై ఈ బృహత్ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు క్యాస సంతోష్ కుమార్ ను సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జుర్రు చెన్నయ్య, కోర్ కమిటీ కన్వీనర్ తుమ్మల దేవరావు, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ అప్పల చక్రధారి, డాక్టర్ దామెర రాములు, కవి పత్తి శివప్రసాద్ డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, అమరవేణి వెంకటరమణ, నేరెళ్ల హనుమంతు, జాదవ్ పుండలిక్ రావు, తదితరులు పాల్గొని సంతోష్ ను అభినందించారు.






# విదేశీ ఉద్యోగాల కోసం దరఖాస్తులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి జి రాములు

నిర్మల్ జనవరి 10(తరణం బ్యూరో) తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ తరపున విదేశాల్లో ఉద్యోగాల కొరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు నిర్మల్ జిల్లా కార్మిక ఉపాధి కల్పనాధికారి జి రాములు ఒక ప్రకటనలో తెలిపారు ఇజ్రాయిల్ లో పనిచేయడానికి కనీస విద్యార్హత ఎస్ఎస్సి పాసై మూడు సంవత్సరాల అనుభవం గల అభ్యర్థులు 21 సంవత్సరం నుండి 45 సంవత్సరాల లోపు అర్హులని అన్నారు టామ్కో సంస్థ ద్వారా ఇంటర్వ్యూలు ఈనెల 12న స్థానిక శాంతినగర్ లో గల రాజీవ్ గాంధీ ఐ టి ఐ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు విదేశాల్లో ఉద్యోగాల కోసం ఆసక్తిగల వ్యక్తులు సంబంధిత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు అదనపు వివరాల కోసం 9441 535253, 79813 70 45 లకు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి జి రాములు తెలిపారు వేతనం లక్ష 20వేల నుండి 1, 38,000 వరకు ఉంటుందని వివరించారు

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం, అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

### సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కె.నర్సింహా, కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం..డిసిపి





శేరిలింగంపల్లి, జనవరి 10 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి అన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలుసైబరాబాద్ కమీషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటి కప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు, ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోండి. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్, ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్ లైన్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించు కోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి, ప్రజలకు సూచించారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాదాపూర్ డీసీపీ..డాక్టర్ జి.వినీత్





శేరిలింగంపల్లి, జనవరి 10 (తరణం ప్రతినిధి) సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ జోన్ నూతన డీసీపీ గా డాక్టర్ వినీత్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ జోన్ ఏడిసిపి నంద్యాల నరసింహా రెడ్డి, ఏసీపీ లు, ఇన్ స్పెక్టర్లు మర్యాదపూర్వకంగా డీసీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆచార్య ఎం.గోనానాయక్ సత్కారించిన..దార్ల వెంకటేశ్వర రావు





శేరిలింగంపల్లి, జనవరి 10 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం హెచ్ సియు తెలుగు శాఖలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆచార్య ఎం.గోనానాయక్ ని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, భాషాభివృద్ధి ప్రాధికారిక సంస్థ వారు 'తెలుగు భాషా సేవ జీవిత సాఫల్య పురస్కారం' అందించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య ఎం.గోనానాయక్ ని బుధవారం తెలుగు శాఖ అధ్యక్షులు దార్ల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తో పాటు ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య పవన్ కుమార్, ఆచార్య డి. విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం సుడిగాలి పర్యటనలోజిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

నిర్మల్ జనవరి 10(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లాలో నిర్లక్ష్యానికి గురి అయిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉండి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు బుధవారం నిర్మల్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు మొదట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని పాల్గొన్నారు అనంతరం ఖానాపూర్ మండలంలోని సదర్ మార్ట్ ప్రాజెక్ట్, కడెం ప్రాజెక్టులను సందర్శించారు గత పాలకుల నిర్లక్ష్యానికి గురై రైతాంగానికి జీవనాధారమైన ప్రాజెక్టులను బాగు చేయడంలో విఫలమయ్యారన్నారు దేశంలో మొట్టమొదటి ప్రధాని నెహ్రూ నిర్మించిన అనేక ప్రాజెక్టులు గత పాలకుల నిర్లక్ష్యానికి గురి అయ్యి రైతులకు తీవ్ర నష్టం వాటిప్ప చేసిందని విమర్శించారు ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని సదర్ మార్ట్ కడం ప్రాజెక్టులను శత్వత మరమతులు నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోచర్చిస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీహరిరావు కడెం ఎంపీపీ అలెగ్జాండర్ స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపిటిసిలు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు మొదటిసారి విచ్చేసిన మంత్రిని పలువురు ఘనంగా సన్మానించారు



# ఎం పి ప్రోగ్రాం నిర్వహణపై బిజేపి ఫైర్ రాష్ట్ర అధ్యక్షుల కు పిర్యాదు చేస్తాం.

ఖానాపూర్ జనవరి 10(తరణం బ్యూరో)అదిలాబాద్ ఎం.పి. సోయం బాపురావ్ ఖానాపూర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి బిజెపి నేతలకు సమాచారం ఇవ్వకుండా ప్రైవేట్ వ్యర్తులతో ప్రోగ్రాం నిర్వహించడంతో ఖానాపూర్ బిజెపి నాయకులు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. బుధవారం స్థానిక పట్టణ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు గత ఏడాది ఖానాపూర్ అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఖానాపూర్ బిజెపి నేతలు, ఆయ్యప్ప ఆలయకమిటి నాయకులు ఎం.పి. సోయం బాపురావ్ని నిధులు విడుదల చేసి ఆలయఅభివృద్ధి కి సహకరించాలని విన్నవించారు. దీంతో అంగీకరించిన ఎంపి. బుధవారం ఖానాపూర్ బిజెపి నేతలకు సమాచారం ఇవ్వకుండా ప్రైవేట్ వ్యక్తులతో అయప్ప ఆలయంలో నిదులు ప్రొసిడింగ్ ఇచ్చి వెళ్లి పోయారని విషయం తెలుసుకున్న బిజెపి నాయికులు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.. ఎంపీ బీజేపీ నేతగా వ్యవహరించడం లేదని, ఎంపి తీరుపై త్వరలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ బిజెపి పట్టణాధ్యక్షులు నాయిని సంతోష్ అసెంబ్లీ కో కన్వీనర్ నల్ల రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ పుప్పాల ఉపేందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మదిరే శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న యాదవ్ ధాదే మల్లయ్య పొలసాని అనిల్ రావ్ పిట్టల భూమన్న మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు బొప్పారావు సత్యవతి మండల ఉపాధ్యక్షులు ఏనుగందుల రవి కొప్పుల భీమేష్ పరమేశ్వర్ గౌడ్ దాని పెళ్లి సుధాకర్ కంతి లింబాద్రి ఓడ్నాల రాజేశ్వర్ బెజ్జరపు రాజేశ్వర్ ఆదేపు రంజిత్ సాయి సురభి రంజిత్ సల్కమ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ పట్టణంలో హాట్ట హాసంగా అయోధ్య సీతారాముల అక్షంతల పంపిణీ



ఖానాపూర్ జనవరి 10(తరణం బ్యూరో) ఈనెల 22న అయోధ్యలో వైభవంగా సీతారాముల విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేసే సందర్భంగా రాములోరి అక్షతలు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో అట్టహాసంగా ఇంటింటా తిరుగుతూ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భాజా భజంత్రీలతో సంప్రదాయ సిద్ధంగా పట్టణంలో గల శివాజీ నగర్ శ్రీరామ్ నగర్ అంబేద్కర్ నగర్ సుభాష్ నగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ గాంధీ నగర్ శాంతినగర్ విద్యానగర్ తదితర ప్రాంతాల్లో వితరణ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ హిందూ ఉత్సవ సమితి నాయకులు వెంకటేశ్వర్లు మంత్రి రాజ్యం సురేష్ నరేష్ తోపాటు మహిళలు మంగళహారలతో పాల్గొన్నారు

# రాజ్యాంగ లౌకిక విలువలను మంట గలిపిన నరేంద్ర మోడీ

ఢిల్లీ: జనవరి 10 (తరణం బ్యూరో)2024 జనవరి 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రధాని మోడీ ప్రారంభించబోతున్నారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైనది .భారత రాజ్యాంగ ప్రధాన సూత్రాలలో ఒకటి లౌకిక తత్వం. లౌకికవాదాన్ని సమర్ధించే భారత రాజ్యాంగం ప్రకారం, రాజ్యం మరియు మతం వేరుగా ఉండాలి. మత కార్యకలాపాలలో ప్రభుత్వ ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వాధినేతలు ఎవరూ కూడా మతాన్ని మరియు మత విశ్వాసాలను ప్రోత్సహించకూడదు. మతము మత విశ్వాసాలు, వాటికి సంబంధించిన అభ్యాసాలు పౌరుల వ్యక్తిగత వ్యవహారాలుగా పరిగణించబడతాయి. ఈ విధంగా, 1976 నాటి 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం, భారతదేశం రాజ్యం లేక ప్రభుత్వం మతాతీత, ఏమతాన్ని సమర్ధించని లౌకిక దేశం. భారత ప్రభుత్వానికి లేదా రాజ్యానికి ఏ మతము రాజ్య అధికార మతం కాదు .అన్ని మతాలను అంగీకరిస్తుంది మరియు ఏ ఒక్క మతానికి ప్రత్యేకంగా అనుకూలంగా ఉండదు. అదే విధంగా 1994లో, ఎస్ ఆర్ బొమ్మై కేసులో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఏం తెలియజేసిందంటే" భారతదేశం రిపబ్లిక్ గా ఏర్పడినప్పటి నుండి భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నది. అదేవిధంగా ప్రవేశకలో చెప్పినట్లు రాజ్యాంగం యొక్క మౌలిక స్వభావమైన "సార్వభౌమ గణతంత్ర ప్రజాతంత్ర సామ్యవాద లౌకిక" భావాన్ని మార్చే హక్కు భారత పార్లమెంటుకు లేదు. భారత రాజ్యాంగ మౌలిక స్వభావం మార్చాలంటే మరో రాజ్యాంగ సభ నిర్మాణం జరగాల్సిన అవసరం ఉన్నది.అయితే, బీజేపీ పాలనలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీనేతృత్వంలోని భారత ప్రభుత్వ సంస్థలన్నీ రామ మందిర నిర్మాణం మరియు ప్రతిష్ఠాపనలో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటున్నాయి.మెజారిటీ మతతత్వ హిందూరాజ్య స్థాపన అంతిమ లక్ష్యంగా కలిగిన అయిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) యొక్క రాజకీయ సాధనం భారతీయ జనతా పార్టీ. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగంలోని లౌకిక లక్షణాన్ని నిర్వీర్యం చేస్తోన్నది. దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణను గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్(ఆర్ఎస్ఎస్)కి ఇప్పుడు రామమందిర వ్యవహారంలో రాజ్యాధికారంపై ఎలాంటి అభ్యంతరం లేదని, మోడీ ప్రభుత్వం హిందూ మతంతో గుర్తింపు పొందిందని వెల్లడించింది.భారతదేశ రాజ్యం ఇంకా అధికారిక కోణంలో హిందూ రాజ్యం కానప్పటికీ, దాని పాలన వ్యవహారాలన్నింటిలో, హిందూత్వ ప్రతిపాదకులు సావర్కర్ మరియు గోల్వాల్కర్ ప్రతిపాదించిన విధంగా మోడీ ప్రభుత్వం హిందూ దేశంగా వ్యవహరిస్తోన్నది. దాదాపు ఒక శతాబ్దం క్రితం ఏర్పడిన ఆర్ఎస్ఎస్ 2024 విజయదశమి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా హిందూ మత రాజ్యం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంలో ఆర్ఎస్ఎస్ ఉన్నది. అందుకొరకై రాజకీయ ప్రక్రియ వేగవంతం చేస్తున్నది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించినప్పుడు ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభ అధినేత, భారత రాజ్యాంగాన్ని తిరస్కరించుతున్నామని మూడు రంగుల జెండాను అంగీకరించలేదని ప్రకటించారు. మనస్మృతి రాజ్యాంగంగా ఉండాలని వారు అన్నారు. భారతీయ జనతా పార్టీలో మితవాదిగా ముద్ర పడిన వాజ్ పాయ్ ప్రధానమంత్రి కాలంలోనే సావర్కర్ చిత్రాన్ని పార్లమెంటు సెంట్రల్ హాలులో పెట్టటం జరిగింది. సావర్కర్ బ్రిటిష్ వారికి విధేయులుగా ఉంటామని అనేక లొంగుబాటు ఉత్తరాలు రాశాడు. శాంతి, సామరస్యం, మానవుల మధ్య విచక్షణను జీవితాంతం వ్యతిరేకించిన, హిందూ ముస్లిం ఐక్యతను కోరుకున్న నిజమైనటువంటి హిందువైన మహాత్మా గాంధీని హత్య చేసిన వారు హిందూ మహాసభ సభ్యులు . మహాత్మా గాంధీ హత్యకు కుట్ర చేసిన హిందూ మహాసభ ముద్దాయిలలో సావర్కర్ ఒకడుగా ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ప్రత్యక్ష సాక్ష్యం లేదని కోర్టు ఆయన్ని ముద్దాయిగా తొలగించింది .దీనిపైన జస్టిస్ కపూర్ కమిషన్ కూడా అనేక వివరణలు ఇచ్చింది. కానీ కపూర్ కమిషన్ వచ్చేనాటికి సావర్కర్ చనిపోయాడు.1980ల నుంచి రామజన్మభూమి ఉద్యమం, 1989 నవంబర్ 9న వివాదాస్పద స్థలంలో శిలాన్యాలు నిర్వహించడం, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత వంటి ముఖ్యఘటనలతో దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా స్థిరమైన కాషాయ దాడి ఒక క్రమపద్ధతిలో సాగుతూ వస్తున్నది.రంజన్ గొగోయ్ నేతృత్వంలోని న్యాయస్థానం 9 నవంబర్ 2019న బాబ్రీ మసీదు స్థలాన్ని రామమందిర ట్రస్టుకు కేటాయిస్తూ తీర్పును ప్రకటించింది. 2020 ఫిబ్రవరి 5న పార్లమెంటులో రామమందిర నిర్మాణ ప్రణాళికను మోదీ ప్రకటించడంతోపాటు స్వయంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. జమ్మూ అండ్ కాశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేస్తూ ఆర్టికల్ 370 రద్దు చేసిన సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత 5 ఆగస్టు 2020న రామమందిరానికి శంకుస్థాపన రాయి వేశాడు. ఇప్పుడు భారత ప్రధానిగా మోడీ జనవరి 22న మళ్లీ అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించడంతో, భారత ప్రభుత్వం లేదా రాజ్యం మరియు హిందూ మతం మధ్య విలీన ప్రక్రియ సెక్యులరిజంపై ఎన్నడూ లేనంత పెద్ద దాడి .భారత రాజ్యాంగ లౌకిక స్వభావాన్ని, నిబంధనను తప్పుడు పద్ధతిలో మారుస్తున్నది.జనవరి 22న ఆలయ ప్రతిష్ఠాపన జరగనుండగా, హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు తమ మెజారిటీ పోలరైజేషన్లో భాగంగా మైనారిటీలపై, ముఖ్యంగా ముస్లింల కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మతపరమైన భావాలను రెచ్చగొట్టడం ప్రారంభించారు. జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మసీదులు, దర్గాలు మరియు మదరసాల వద్ద "శ్రీరాం, జైరాం, జై జైరాం" అని పఠించాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముస్లింలను కోరారు.ఈ సందర్భంగా గతంలో ప్రధానమంత్రి పళ్లేల మీద చప్పట్లు చేయటం ద్వారా కోవిడ్ తో పోరాడాలని ఆయన చేసిన విజ్ఞప్తిని గుర్తుచేస్తుంది. 5 ఏప్రిల్ 2020న 'కొవ్వొత్తులు వెలిగించడం' ద్వారా మహమ్మారిని తరిమి కొట్టొచ్చు అన్నారు. జనవరి 22న రామ జన్మభూమి ఆలయ సంప్రోక్షణను పురస్కరించుకుని ప్రతి భారతీయుడు తమ ఇళ్లలో 'దియా' (రామజ్యోతి) వెలిగించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఆలయ ఆధారితంగా నిషేధించబడని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. జనవరి 14 నుంచి సార్వత్రిక ఎన్నికల ప్రచారం అమలులోకి వస్తుందనీ, జనవరి 22న జరిగే ఆలయ ప్రతిష్ఠాపన కోసం ప్రపంచం ఎదురు చూస్తోందని పేర్కొంటూ, "పవిత్ర ప్రదేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ఆకాశాన్ని కూడా వదలబోమని" పేర్కొంటూ, మోదీ 46 ప్రాజెక్టులను ప్రారంభించారు . వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం మరియు అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్ను పునరుద్ధరించడంతో పాటు ఆలయం చుట్టూ అయోధ్యను అభివృద్ధి చేయడానికి 15700 కోట్లు (రూ. 18000 కోట్లతో నిర్మించబడింది) కేటాయించారు. వందేభారత్ రైళ్ల శ్రేణి, అనేక రైలు మార్గాల డబ్లింగ్ మరియు విద్యుదీకరణ మరియు హై-వే నిర్మాణంతో సహా అన్నింటినీ పూర్తి చేయడానికి, అయోధ్యను వారి గమ్యస్థానంగా ఉంచడం కూడా పూర్తి స్వింగ్లో ఉంది. మరియు, వాస్తవానికి, సంఘ్ పరివార్ నాయకులతో పాటు, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ మరియు గోడీ మీడియా నుండి చాలా మంది ప్రముఖ సంఘీ ప్రముఖులు, సాధువులు, సన్యాసులు మహంతులు కూడా కూడా జనవరి 22 న అయోధ్యకు తరలి వస్తున్నారు.ఇప్పటికే హిందుత్వ వైపు మొగ్గు చూపుతున్న న్యాయవ్యవస్థతో సహా మొత్తం కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, మొత్తం కార్పొరేట్-కాషాయ మీడియాతో కలిసి రామ మందిరం చుట్టూ కేంద్రీకృతమై ఉన్నందున, ఇప్పుడు ఈ వాతావరణం దేశంలోని ఆశ్రిత పక్షపాత కార్పొరేట్ కాషాయ దోపిడీ అనేది అసలైన వాస్తవం. ఈ వాస్తవాన్ని మభ్యపెట్టడానికి సమర్థవంతంగా గోడి మీడియా ప్రచారాన్ని భాజపా ఆర్ఎస్ఎస్ చే ఉపయోగించబడుతున్నది. భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన అదనపు సంపదలో మూడొంతుల కంటే ఎక్కువ అదానీ-అంబానీ నేతృత్వంలోని అతి సంపన్నులు మరియు కార్పొరేట్ పెట్టుబడిదారులు ఒకవైపు బిలియనీర్ల దోచుకొంటుండగా, భారతదేశం "ప్రపంచ పేదరికపు కోట"గా మారింది. ప్రపంచంలోని "అత్యంత" లేదా "పూర్తి పేద"లో సగానికి పైగా (సుమారు 25 కోట్లు) భారత దేశంలోనే నివాసం ఉంటున్నారు. భారతదేశంలో కార్పొరేట్ పన్ను రేట్లు, అత్యధిక అసమానతలను కలిగి ఉన్న దేశాలలో ఒకటి. కార్పొరేట్ పన్ను రేట్లు ప్రపంచంలోనే అత్యల్పంగా ఉండగా, వస్తువుల సేవల పన్ను (జీఎస్టి) వంటి నయా ఉదారవాద, కార్పొరేట్ అనుకూల పన్నుల విధానం ద్వారా మొత్తం పన్నుల వ్యవస్థను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చింది. ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారులను అంబానీ ఆదానీలకు అనేక పన్ను మినహాయింపులు ఇస్తూ, లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు రద్దు చేస్తూ, వారిని ఉద్ధరిస్తూ పన్నుల భారం మొత్తం దేశం యొక్క నిజమైన వనరులయిన సామాన్య ప్రజలమీద రుద్ద బడింది. అదేవిధంగా అంతర్జాతీయ విధానంలో కూడా అమెరికా సామ్రాజ్యవాధానికి జూనియర్ భాగస్వామిగా భారత పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో భారత ప్రభుత్వం అమెరికాకు అనుకూలంగా, పాలస్తీ నాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ అనుకూలంగా వ్యవహరించిన తీరు యిందుకు ఒక ఉదాహరణ మాత్రమే.భూమి మరియు సహజ వనరులతో సహా, వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగాలు అత్యంత అవినీతి కార్పొరేట్ దిగ్గజాలకు అప్పగించబడ్డాయి. ఆర్థిక వ్యవస్థలోని ఉద్యోగ-ఆధారిత ఉత్పాదక రంగాలు కుప్పకూలుతున్నప్పటికీ, ఊహాజనిత మరియు డబ్బు-స్పిన్నింగ్ గోళాలు గొప్ప-ధనవంతుల ఖజానాకు జోడిస్తున్నాయి. నిరుద్యోగం, జీవనోపాధికి సంబంధించిన అత్యంత అవసరమైన వస్తువుల ధరల పెరుగుదల, ఆకలి, పేదరికం, శిశు మరణాలు, అనారోగ్యం, భూమిలేనితనం, గృహాల కొరత మరియు అన్నింటికంటే పర్యావరణ సమస్యలు విస్తృతంగా ఉన్నాయి. ప్రత్యక్షంగా దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారు కూడా 'బహుళ డైమెన్షనల్ పేదరిక సూచిక' ప్రకారం పేదలుగా రూపాంతరం చెందుతున్నారు..ఇప్పుడు, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం- భారతీయ జనతా పార్టీ ఎల్లలు లేని ప్రచారం ద్వారా రామ మందిరాన్ని ప్రస్తుత భారత రాజకీయాల నేపథ్యంలో, ఈ దశకు తీసుకురావడం ద్వారా దేశంలోని ఈ కీలకమైన సమస్యలను ఒక్కసారిగా పక్కదారి పట్టి స్తున్నారు. రామ మందిరాన్ని ప్రధాన నినాదంగా మార్చి హిందూ రాజ్యాన్ని లేదా దేశాన్ని స్థాపించాలనే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం యొక్క దీర్ఘకాలిక మరియు వ్యూహాత్మక కార్యక్రమం ఇందులో ముఖ్యమైనది. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత నాటి నుండి, "భారత మాతకు నివాళి"గా "అయోధ్యలోని రామజన్మభూమి లో అద్భుతమైన శ్రీరామ మందిర నిర్మాణం" అనేది ఆర్ఎస్ఎస్-బిజెపి ఎజెండాలో ఎల్లప్పుడూ ఉంది.అది వరుసగా ఎన్నికలలో ప్రచార ఆర్భాటాలలో ప్రధాన నినాదంగా పునరావృతమైంది. ఈ మొత్తం ప్రక్రియ లో ఇస్లామోఫోబిక్ మరియు ఇస్లాం వ్యతిరేక ధోరణిని మరింత పెంచడానికి ఉపయోగించుకున్నారు. అనేక నివేదికల ప్రకారం, పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఏఏ) అమలు చేయడానికి ఇప్పటికే చర్యలు ప్రారంభించబడ్డాయి.ఇది దేశంలోని ముస్లింల పట్ల పక్షపాతంతో కూడుకొని ఉన్నది . మూడు పొరుగు దేశాల నుండి ఆరు ముస్లిమేతర వర్గాలకు పౌరసత్వాన్ని సులభతరం చేస్తుంది. రాబోయే సాధారణ ఎన్నికలలో ప్రత్యేకంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకునే యూనిఫాం సివిల్ కోడ్ వంటి ఇతర ఎత్తుగడలు కూడా ఆచరణలోకి రాబోతూ న్నాయి. ఇట్టి పరిస్థితుల్లో లౌకికవాదులైన భారత ప్రజానీకమంతా రాజ్యాంగ విలువల కొరకు పోరాడాల్సిన కర్తవ్యం ఉన్నది.



మన్నవ హరి ప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు,సిపిఐ( ఎమ్.ఎల్ )రెడ్ స్టార్,మొబైల్ నెంబర్: 9346508846

email :mannavahariprasad@gmail.com

# నాంపల్లి ప్రమాదం: చార్మినార్ ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

హైదరాబాద్: జనవరి 10 (తరణం బ్యూరో)నాంపల్లి రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం ప్రమాదానికి గురైన చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను అధికారులు పునరుద్ధరించారు. పునరుద్ధరణ పనుల నేపథ్యంలో ఎంఎంటీఎస్ రైళ్లకు మినహాయించి..ఇతర ఏ సర్వీసులకు ఇబ్బంది కలగలేదని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రమాద రైలు కోచ్ లని టెస్టింగ్ కోసం షెడ్డుకు తరలించినట్లు తెలిపారు.చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ ఉదయం ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు చేరుకునే క్రమంలో.. పట్టాలు తప్పి ఫ్లాట్‌ఫామ్ సైడ్‌వాల్‌ను ఢీకొట్టింది. రైలు స్లోగా ఉండడంతోనే పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మొత్తం మూడు బోగీలు పట్టాలు తప్పగా, ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి చివరి స్టేషన్ కావడంతో రైలు డెడ్ ఎండ్‌కు వచ్చిన తర్వాతే ప్రమాదం జరిగిందని సీపీఆర్వో రాకేష్ తెలిపారు. డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతోనే రైలు పట్టాలు తప్పిందన్నారు.ఇక దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనంజయులు నేతృత్వంలోని రైల్వే అధికారుల బృందం సహాయ, పునరుద్ధరణ చర్యలను చేపట్టింది. సౌత్ సెంట్రల్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ సంఘటనపై చట్టబద్ధమైన విచారణను నిర్వహిస్తుందని తెలిపారు.ఎంఎంటీఎస్ రైళ్లు రద్దునాంపల్లి రైల్వేస్టేషన్‌లో సహాయక చర్యల దృష్ట్యా పలు ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేశారు నాంపల్లి-మేడ్చల్, మేడ్చల్-హైదరాబాద్, హైదరాబాద్ లింగంపల్లి ఎంఎంటీఎస్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. అయితే నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారమ్ 1,2 వైపు నుంచి రైళ్ల రాకపోకలు సాగాయి. ఈ రోజు షెడ్యూల్‌లో ఉన్న ప్యాసింజర్ రైళ్లను నడిపారుప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరాచార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. పట్టాలు కొద్దిగా పక్కకి ఒరగడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. జిల్లా యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన ప్రయాణికులకు సరైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు



## నల్లమల శివయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



అన్నమయ్య జనవరి 10 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటిలోమంగళవారం ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ దూళ్ళవారిపల్లె కు చెందిన నల్లమల శివయ్య మృతిచెందిన విషయం తెలిసి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రభుత్వ ఆసుపత్రికివెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. శివయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రాఫిక్ చలాన్ల రాయితీ గడువు పొడిగింపు.. ఎప్పటివరకు అంటే..



హైదరాబాద్, : జనవరి 10 (తరణం బ్యూరో) ట్రాఫిక్ చలాన్ల రాయితీ గడువును పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 31వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్లు బుధవారం సాయంత్రం ప్రకటించింది.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గడువు ఇవాళ్టి(జనవరి 10)తో ముగియాల్సి ఉంది. డిస్కౌంట్ ఛాన్స్ తో పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకోవచ్చని... గడువు ముగిస్తే అలాంటి అవకాశం ఉండదని ట్రాఫిక్ పోలీసులు చెబుతూ వచ్చారు. మొత్తం పెండింగ్ చలాన్లు 3 కోట్ల 9 లక్షల దాకా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. ఇప్పటివరకు కోటీ 7 లక్షల మంది మాత్రమే ఛలాన్లు చెల్లించగా.. రూ.107 కోట్ల ఆదాయం వచ్చింది.ఈ క్రమంలో గడువును పొడిగిస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. గడువు పొడిగించిన నేపథ్యంలో.. ఇంకా ఎవరైనా చెల్లించకుంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కమిషనరేట్లతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లపై కొద్దిరోజుల కిందట తెలంగాణ సర్కార్ రాయితీని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## అలాంటి వారిని సహించం.

### . సజ్జనార్ వార్నింగ్



హైదరాబాద్: జనవరి 10 (తరణం బ్యూరో)నిబద్ధత, క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై విచక్షణరహితంగా దాడులకు దిగడం సమజసం కాదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు.మహాలక్ష్మి పథకం అమలు తర్వాత సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగింది. అయినా చాలా ఓపిక, సహనంతో వారంతా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలాంటి ఘటనలు సిబ్బందిలో ఆందోళన కలిగిస్తున్నాయంటూ ఆయన ట్వీట్ చేశారు.సంగారెడ్డి జిల్లా ఆందోల్ లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిందీ సంఘటన. బైకర్ నిర్లక్ష్యంగా నడపి ప్రమాదానికి కారణమయ్యాడు. అయినా తన తప్పేం లేదన్నట్టు తిరిగి టిఎస్ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్‌పై దాడి చేశారు. దుర్భాషలాడుతూ విచక్షణరహితంగా కొట్టారు. ఇలాంటి దాడులను యాజమాన్యం అసలే సహించదు. ఈ ఘటనపై అందోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆవేశంలో సిబ్బందిపై దాడి చేసి అనవసరంగా ఇబ్బందులకు గురికావొద్దని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుందని సజ్జనార్ పేర్కొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి నిధులు ఇచ్చిన ఎంపీ సోయం బాబురావు



ఖానాపూర్ జనవరి 10(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలో గల అయ్యప్ప దేవాలయానికి అదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు నిధులు మంజూరు చేశారు బుధవారం ఆలయాన్ని సందర్శించిన ఎంపీ ప్రెసిడింగ్ కాపీని ఆలయ కమిటీకి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో అయ్యప్ప స్వాములు కోరిన విధంగా అభివృద్ధి కొరకు నిధులు ఇచ్చామని తెలిపారు ఆలయంలో ఎంపీ కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

11.01_Thur-Tharanam 1-8.qxd 10-01-2024 21:11 Page 7



# 'గేమ్ ఛేంజర్'లో ఆ సీన్స్ మీరే డైరెక్ట్ చేశారా'.. విలేకరి ప్రశ్నకు శైలేశ్ ఏమన్నారంటే..



హైదరాబాద్: జనవరి 10 (తరణం బ్యూరో) రామ్‌చరణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' .ఈ సినిమా కోసం శైలేశ్ కొలను (%ఖుఅశ్రీవంష్ట ఖశీశ్రీఖఅబ%) వర్క్ చేశారంటూ గత కొన్నిరోజుల నుంచి నెట్టింట ప్రచారం జరుగుతోంది. కొన్ని సన్నివేశాలకు ఆయనే దర్శకత్వం వహించారని టాక్. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో శైలేశ్ దీనిపై స్పందించారు.''చిత్రం ఏదైనా బి-రోల్ షాట్స్ ఉంటాయి. ఆ షాట్స్‌లో ప్రధాన నటీనటులు ఉండరు. వాహనాలు వెళ్తున్నట్లు, మనుషులు నడుస్తున్నట్లు, ఖాళీ రోడ్లు చూపిస్తారు. సాధారణంగా అలాంటి షాట్స్‌ను శంకర్ ఎవరికీ అప్పగించరు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ షాట్స్ ఆయన షూట్ చేయలేకపోయారు. దర్శకత్వంలో నైపుణ్యం కలిగిన వారు ఎవరైనా షూట్ చేస్తే బాగుంటుందనుకున్నారు. దీంతో దిల్‌రాజు నన్ను సంప్రదించగా.. దాదాపు రెండు రోజులు దాని కోసం వర్క్ చేశా. అంతేకానీ, ఆ సినిమా డైరెక్షన్‌లో నేను భాగం కాలేదు. శంకర్, చరణ్, రాజు మీద ఇష్టంతోనే పనిచేశా'' అని బదులిచ్చారురామ్‌చరణ్ 15వ చిత్రంగా 'గేమ్ ఛేంజర్' రానుంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధం చేస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఎస్.జె.సూర్య, సునీల్, శ్రీకాంత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ స్వరాలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. సెప్టెంబర్‌లో దీనిని విడుదల చేస్తామని ఇటీవల దిల్‌రాజు చెప్పారు.

# మహేశ్.. వాళ్లకు మీరొక ఎమోషన్..: నమ్రత ఆసక్తికర పోస్ట్



ఇంటర్నెట్‌డెస్క్:జనవరి 10 (తరణం బ్యూరో) మహేశ్‌బాబు అభిమానులను ఉద్దేశించి నమ్రత ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ''మహేశ్ అభిమానుల గురించి ఇప్పటికే ఎంతోమంది గొప్పగా చెప్పారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆయన్ని ఆదరిస్తున్నారు. ప్రతి ప్రయత్నంలో అండగా నిలిచి.. మరింత కష్టపడి పనిచేసేందుకు దోహదపడుతున్నారు. (గుంటూరు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఉద్దేశించి) గుంటూరులో అభిమానులు చూపించిన ప్రేమను చూసి ఓ విషయం గర్వంగా చెప్పాలని ఉంది. మహేశ్.. అభిమానులకు మీరొక ఎమోషన్. ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా'' అని పేర్కొన్నారు.మహేశ్ హీరోగా నటించిన 'గుంటూరు కారం' సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అభిమానులనుద్దేశించి మాట్లాడుతూ మహేశ్ భావోద్వేగానికి గురయ్యారు. ''మీరెప్పుడూ నా గుండెల్లో ఉంటారు. సంక్రాంతి నాకు, నాన్నగారికి బాగా కలిసొచ్చిన పండగ. ఆ సీజన్‌లో మా చిత్రం విడుదలైతే అది బ్లాక్‌బస్టరే. ఈసారి కూడా అదే రిపీట్ అవుతుంది. కానీ, ఇప్పుడు నాన్న లేరు. ఆయన నా సినిమాలు చూసి రికార్డులు, కలెక్షన్ల గురించి చెబుతుంటే ఆనంద పడేవాడిని. ఆ సంగతులన్నీ మీరే చెప్పాలి. ఇక నుంచి మీరే నాకు అమ్మ, నాన్న'' అని అన్నారు. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసిన నమ్రత ఈ పోస్ట్ చేశారు.

# పదేళ్ల కెరీర్‌పై రకుల్ పోస్ట్.. ఏం చెప్పారంటే



మంబయి: జనవరి 10 (తరణం బ్యూరో)హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తైన సందర్భంగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. తొలి చిత్రం (హిందీలో) 'యారియాన్' పోస్టర్ షేర్ చేసిన ఆమెఎన్నో అందమైన కలలతో పదేళ్ల క్రితం బాలీవుడ్‌లో తొలి అడుగు వేశా. శ్రమ, పట్టుదలతో ఈ స్థాయికి రాగలిగా. నటిగా సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. 'యారియాన్'లో వర్క్ చేసినందుకు సంతోషిస్తున్నా. కలల సాకారంలో నాకు అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు'' అని తెలిపారు. అనే హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. దీనిపై పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'కంగ్రాట్స్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.న్యూఢిల్లీకి చెందిన రకుల్.. కన్నడ సినిమా 'గిల్లీ'తో నటిగా ఎంట్రీ ఇచ్చారు. 2014లో విడుదలైన 'యారియాన్'తో ఆమె బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ రాణిస్తున్నారు. ఆమె నటించిన 'అయలాన్' విడుదలకు సిద్ధంగా ఉంది. వ్యక్తిగత విషయానికి వస్తే.. రకుల్ త్వరలో వివాహం చేసుకోనున్నట్లు తెలుస్తోంది. బీటౌన్ నిర్మాత, నటుడు జాకీ భగ్నానీతో పెళ్లి జరగనుందంటూ ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి రెండో వారంలో గోవా వేదికగా వివాహం చేసుకోనున్నారని సమాచారం. కల్యాణవేదిక వద్దకు సెల్‌ఫోన్లు తీసుకురావొద్దని ఇప్పటికే బంధువులకు సూచించారట

# నాని ఎప్పటిలాగే అదరగొట్టేశారు: జాన్వీ ప్రశంస



ఇంటర్నెట్‌డెస్క్: జనవరి 10 (తరణం బ్యూరో)నాని హీరోగా తెరకెక్కిన 'హాయ్ నాన్న' చిత్రంపై నటి జాన్వీకపూర్ ప్రశంసల వర్షం కురిపించారుమృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా. తొలి ప్రయత్నంలోనే మనసుని హత్తుకునే చిత్రాన్ని అందించినందుకు శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే అదరగొట్టేశారు'' అని ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆనందం వ్యక్తం చేసింది. 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని ట్వీట్ చేసింది.దసరా' తర్వాత నాని నటించిన చిత్రమిది. మృణాల్ ఠాకూర్ కథానాయిక. బేబీ కియారా, నాజర్, జయరాం కీలకపాత్రలు పోషించారు. డిసెంబర్ 7న విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. తండ్రిగా నాని నటనకు సినీ ప్రముఖులు ఫిదా అయ్యారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. 'దేవర'తో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు జాన్వీకపూర్. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది.

# ఇది ఎవరూ టచ్ చేయలేని రికార్డ్: చిరంజీవి



ఇంటర్నెట్‌డెస్క్: 'జనవరి 10 (తరణం బ్యూరో)వాల్తేరు వీరయ్య' ను ఆదరించిన ప్రేక్షకులకు అగ్ర కథానాయకుడు చిరంజీవి ధన్యవాదాలు చెప్పారు.ఇది క్రియేట్ చేసిన రికార్డును ఎవరూ అందుకోలేరని అన్నారు. ''2023 సంక్రాంతి నుంచి 2024 సంక్రాంతి వరకు కృష్ణాజిల్లా అవనిగడ్డలోని రామకృష్ణ థియేటర్‌లో 'వాల్తేరు వీరయ్య' ఆడుతోందంటే.. మీరు నన్ను ఎంతలా అభిమానిస్తున్నారో అర్థమవుతోంది. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. ఈ రోజుల్లో ఇది ఎవరూ టచ్ చేయలేని రికార్డ్. దీనికి కారణం మీకు నచ్చేలా చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు బాబీ, సంగీత దర్శకుడు దేవిశ్రీ, నా తమ్ముడు రవితేజతోపాటు ఇతర తారాగణం, మైత్రి మూవీ మేకర్స్ సంస్థ. అందరి సమష్టి కృషి 'వాల్తేరు వీరయ్య'. ఇలాంటి మరెన్నో చిత్రాలను మీకు అందించేందుకు ప్రతిక్షణం ప్రయత్నిస్తూనే ఉంటా'' అని తెలిపారు.గాడ్‌ఫాదర్' తర్వాత చిరంజీవి నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. యాక్షన్ ఫిల్మ్‌గా బాబీ కొల్లి తెరకెక్కించారు. శ్రుతిహాసన్ కథానాయిక. రవితేజ, కేథరిన్, ప్రకాశ్‌రాజ్, బాబీ సింహా, కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా గతేడాది జనవరి 13న ఇది విడుదలైంది. చిరంజీవి, రవితేజ యాక్టింగ్ సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. చిరంజీవి ప్రస్తుతం 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. సోషియో ఫాంటసీ మూవీగా ఇది సిద్ధం కానుంది. కథానాయికగా అనుష్క, నయనతార పేర్లు ప్రచారంలో ఉన్నాయి. 'విశ్వంభర' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# కొత్త తేదీకి 'లాల్ సలామ్'




ఇంటర్నెట్ డెస్క్ : జనవరి 10 (తరణం బ్యూరో)సంక్రాంతికి విడుదల కావాల్సిన 'లాల్ సలామ్' కొత్త విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఈ సినిమాని ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు చిత్ర బృందం మంగళవారం ప్రకటించింది.హీరో రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రమిది. దీన్ని ఆయన కుమార్తె ఐశ్వర్య తెరకెక్కించారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటించారు.భారత మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్ ఓ ప్రత్యేక పాత్ర పోషించారు. క్రికెట్ ఆట చుట్టూ అల్లుకున్న ఓ యాక్షన్ కథాంశంతో రూపొందిన సినిమా ఇది. రజనీ ఇందులో మొయిద్దీన్ భాయ్ పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, ఛాయాగ్రహణం: విష్ణు రంగస్వామి.

# విశాల్ దర్శకత్వంలో షారుక్



ఇంటర్నెట్ డెస్క్ బీ జనవరి 10 (తరణం బ్యూరో)జనవరి నుంచి డిసెంబరు వరకు తన సినిమాలతో బాలీవుడ్ చిత్రసీమని ఓ స్థాయికి తీసుకెళ్లారు అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్. 'పఠాన్', 'జవాన్'లతో బాక్సాఫీసు కలెక్షన్లతో భారీ విజయాన్ని అందుకున్న ఈయన తన తదుపరి చిత్రం ప్రముఖ దర్శకుడు విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో చేయనున్నట్లు సమాచారం.షారుక్ తన తదుపరి సినిమా కోసం విశాల్‌తో చర్చలు జరుపుతున్నారు. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేందుకు వారిద్దరూ సిద్ధమవుతున్నారు. విశాల్ థ్రిల్లర్ కథనాలతో అభిమానులను అలరిస్తుంటారు. ఆయన సినీ ప్రపంచం...షారుక్ ఇమేజ్ భిన్నంగా ఉంటాయి. కానీ వీరిద్దరూ కలిసి కొత్తదనం నిండిన థ్రిల్లర్ చిత్రంతో సినీ ప్రియుల ముందుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు' అని తెలిపాయి సన్నిహిత వర్గాలు. యాక్షన్ సినిమాల తర్వాత షారుక్ ఎలాంటి థ్రిల్లర్ కథనంలో రానున్నారో అంటూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

# ఆ విషయంలో నా కంటే తేజ సజ్జ సీనియర్:

## రానా దగ్గుబాటి

ఇంటర్నెట్ డెస్క్: జనవరి 10 (తరణం బ్యూరో)యువ నటుడు తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'హనుమాన్' ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుందిఈ నేపథ్యంలో 'సూపర్ హీరో టూర్' పేరుతో చిత్రబృందం ప్రమోషన్ల జోరు పెంచింది. ఇందులో భాగంగా ముంబయిలో మీడియా సమావేశం నిర్వహించింది. ఆ సమావేశానికి టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి (%=ఖుఖు%) అతిథిగా హాజరయ్యారు.'ఇంద్ర' సినిమాలో బాలనటుడిగా కనిపించిన తేజ అంటే టాలీవుడ్‌లో అందరికీ ఇష్టమే. నేనూ ఆ సినిమా సమయంలో అతడికి అభిమానినయ్యాను. రెండున్నరేళ్ల వయసు నుంచే నటించడం మొదలుపెట్టాడు. ఈ విషయంలో నాకంటే తేజ సీనియర్. 'హనుమాన్' సినిమా విడుదల కోసం అందరిలాగే నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీని షూటింగ్ మొదలైనప్పటి నుంచే టీమ్ సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటోంది. ఇది చాలా సంతోషకరమైన విషయం' అంటూ తేజ సజ్జను రానా బాలీవుడ్ మీడియాకు పరిచయం చేశాడు.హైదరాబాద్‌లో ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్ తాజాగా ఓపెన్ చేయగా వాటి టికెట్లు క్షణాల్లో అమ్ముడయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. మొత్తం 11 భాషల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అంజనాద్రి అనే కల్పిత ప్రదేశం నేపథ్యంలో సాగే చిత్రమిది. కథానాయకుడు హనుమంతుడి శక్తుల్ని పొంది అంజనాద్రి కోసం ఎలా పోరాటం చేశాడనే కథాంశంతో రూపొందింది. 'జాంబీరెడ్డి' తర్వాత తేజ సజ్జ, ప్రశాంత్ వర్మల కాంబోలో తెరకెక్కనున్న చిత్రం కావడం, ట్రైలర్‌లో గ్రాఫిక్స్ ఆకట్టుకోవడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి.

# గుంటూరు కారం' టికెట్ ధరల పెంపు..

## ఏపీలో ఎంతంటే



ఇంటర్నెట్ డెస్క్: జనవరి 10 (తరణం బ్యూరో)మహేశ్‌బాబు హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'గుంటూరు కారం' ఈ సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది.అన్ని థియేటర్లలో టికెట్‌పై రూ. 50 పెంచుకునే వీలు కల్పించింది. సినిమా విడుదల నుంచి పది రోజులపాటు ఈ ధరలు అమల్లో ఉండనున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ స్క్రీన్‌లలో రూ.65, మల్టీప్లెక్స్‌లలో రూ.100 పెంచేందుకు వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే. బెనిఫిట్ షోలకూ అనుమతి ఇచ్చింది.'అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్‌బాబు- దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. జగపతి బాబు, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషించారు. రమణ పాత్రలో మహేశ్ సందడి చేయనున్నారు. జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ సినీ ప్రియుల్ని ఆకట్టుకున్నాయి.

11.01_Thur-Tharanam 1-8.qxd 10-01-2024 21:11 Page 8



# అవసరం లేని వస్తువులు స్ట్రాంగ్ రూముల నుంచి తొలగించాలి

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య జనవరి 10( తరణం బ్యూరో)జిల్లాలోని ఖజానా కార్యాలయాల స్ట్రాంగ్ రూములలో వివిధ ప్రభుత్వ శాఖలు భద్రపరిచిన అవసరం లేని వస్తువులు తొలగించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ట్రెజరీ కార్యాలయాల స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన వస్తువులపై, ఖజానా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ట్రెజరీ కార్యాలయాల స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన అవసరం లేని వస్తువులను వెంటనే తొలగించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సామాగ్రి నిల్వ చేసుకునేందుకు స్థలాభావం ఏర్పడుతుందని ఈ కారణంగా వివిధ శాఖలకు సంబంధించిన వస్తువులను తొలగించేందుకు రాష్ట్ర ఖజానా శాఖ జిల్లాస్థాయిలో ఒక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలోని జిల్లా ట్రెజరీ, సబ్ ట్రెజరీలలో శాఖల వారీగా భద్రపరిచిన వస్తువులను తిరిగి తీసుకునేవి, తొలగించవలసినవి, భద్రపరచాల్సినవి అనే మూడు విభాగాలుగా గుర్తించడం జరిగిందని, వీటిని పరిశీలించి ఇందులో అవసరం లేని వస్తువులను తొలగించాలని జాయింట్ కలెక్టర్ ట్రెజరీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్, ఏటీవో ఖాదరవల్లి, ఎస్ టిఓ గోపాల్, రమేష్, హరీష్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19వ తేదీన అంబేద్కర్ 125 అడుగుల ఆవిష్కరణ

## -రాష్ట్ర ఎస్.సి. కమిషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్





ఒంగోలు జనవరి 10 (తరణం బ్యూరో)రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విజయవాడలో పండుగ వాతావరణంలో ఆవిష్కరిస్తున్నట్లు రాష్ట్ర ఎస్.సి. కమిషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ చెప్పారు. 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక విషయమన్నారు. బుధవారం ఒంగోలులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.అంబేద్కర్ అందరి వాడని, ఒక వర్గానికి, కులానికి, మతానికో సంబంధించిన వ్యక్తి కాదని చైర్మన్ చెప్పారు. మహోన్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని రచించి, భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం, సౌభాతృత్వాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. విజయవాడ నడిఒడ్డులో ఉన్న స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ విగ్రహంతోపాటు అంబేద్కర్ స్ఫూర్తి వనాన్ని, సుమారు మూడు వేల మంది కూర్చునే విధంగా మల్టీపర్పస్ కన్వెన్షన్ హాలు, మరో రెండు వేల మంది కూర్చునే విధంగా ఓపెన్ థియేటర్, అదేవిధంగా బౌద్ధ బిక్షుల కోసం ప్రత్యేకంగా హాలు నిర్మించినట్లు చెప్పారు. అందులో 10 వేల పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. చూడచక్కని విధంగా ఫౌంటెయిన్స్, ఇతర అన్నిరకాల సదుపాయాలతో రూపొందించినట్లు చెప్పారు. ఈ విగ్రహావిష్కరణ భారతదేశ చరిత్రలో మహోన్నతమైన సంఘటనగా విక్టర్ ప్రసాద్ అభివర్ణించారు. ఈ స్ఫూర్తివనం ప్రపంచ పర్యాటక ప్రదేశంగా ఉండేలా రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.కలెక్టరేట్లో ..సామాజిక న్యాయం కోసం కృషి చేసిన అంబేద్కర్ సేవలను అందరికీ తెలియజేసేలా 'జనాభాగిదారీ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు కలెక్టరేట్లో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా బుధవారం డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించి తిలకించారు. జిల్లా కేంద్రంతోపాటు డివిజన్, మండలం, గ్రామ స్థాయి వరకు 10 రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం స్పందన హాలులో విద్యా శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఒంగోలు బండ్లమిట్ట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో పాటు పలు ప్రైవేటు సంస్థల విద్యార్థులు, పలువురు గాయకులు, కళాకారుల ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, డి.ఈ.ఓ. వి.ఎస్.సుబ్బారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆధ్యాత్మిక ప్రవచన సదస్సు నిర్వహణ






అన్నమయ్య జనవరి 10( తరణం బ్యూరో(క్రసీ)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం చిన్మయ మిషన్, కడప ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మింగ్ ఇండియన్స్ టు ట్రాన్స్ఫార్మింగ్ ఇండియా అనే అంశంపైఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రవచనకర్తగా చిన్మయ మిషన్ ప్రెసిడెంట్ శ్రీ తురియానంద సరస్వతి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవజన్మను ఆధ్యాత్మిక చింతనలో సార్థకత చేసుకోవాలని , ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, నేటి సమాజంలో మనుషుల మధ్య ఆప్యాయతలు సన్నగిల్లుతున్నాయని ,సాటి మనుషులను ప్రేమించలేని స్థితిలో మనిషి మనుగడ సాగిస్తుండడం వల్లే నేరాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ఎంతోమంది భారతీయుల మేధావితనం, త్యాగ కృషి వరుల వలన భారతదేశం అన్ని విధాల అభివృద్ధి దిశలో పయనిస్తున్నదని వివరించారు. ఆధ్యాత్మిక చైతన్యమే సామాజిక చైతన్యానికి బీజం వేస్తుందని, సామాజిక నేత్రం ఆధ్యాత్మిక నేత్రాలను వృద్ధి చేసుకుంటే తాను కోరుకునే ముక్తి మార్గం సుగమమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బయా రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల కలయికే విశ్వమతం అని, భారతదేశం ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతుందని అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక విలువల లోపం వల్లే మానవత్వపు విలువలు నశిస్తున్నాయని, మానవజన్మ అన్ని జన్మల్లోకెల్లా ఉత్తమమైనదని, ఆత్మజ్ఞాన దానం గొప్పదని అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మికత ద్వారా మానవునిలో శాంతి సహనం కలుగుతుందని తద్వారా అందరూ సుఖశాంతులతో జీవించ గలుగుతారని వివరించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యసిద్ధితో ,విశాల దృక్పథం కలిగి భక్తి విశ్వాసంతో చేసే ప్రతి పనిలో పరమాత్ముడు కొలువై ఉంటాడని తెలియజేశారు. చిత్తశుద్ధితో మానవుడు ప్రయత్నిస్తే జీవన మనుగడలో ఎదుర్కొనే అనేక సమస్యలు తొలగిపోతాయని, తాము ఆచరించి ,ఫలాలను సమాజానికి అందిస్తే సమ సమాజం మరింత చైతన్యవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ బయ్యారెడ్డి, డాక్టర్ హరిణి, పెబ్బిశెట్టి సురేష్, రాయచోటి చిన్మయ మిషన్ సేవకురాలు సృజన, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెల్లుచున్న మైనారిటీ నాయకుడు మూసాకు శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య జనవరి 10 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాయచోటి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ సిపి మైనారిటీ నాయకుడు మూసా హజ్ యాత్రకు వెల్లుచున్న శుభ సందర్భంగా వారి నివాసానికెళ్లి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హజ్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉ ఒడాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, జాకీర్,కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్,గౌస్ ఖాన్, సాదిక్ అలీ,రియాజ్, బిసి సెల్ విజయ భాస్కర్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్,హసన్ బాష,సున్నా,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్వతిపురంలో బాబు సూరిటి భవిష్యత్తుకి గ్యారంటీ

## -బూత్ కన్వీనర్ ఉప్పల రామకృష్ణ



సిద్దవటం జనవరి 1 0 (తరణం విలేకరి)రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగలరాయుడు ఆదేశాలమేరకు మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మండల ఇంచార్జి దశరథ నాయుడు మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షులు బొడిచెర్ల వెంకటరత్నం గార్ల ఆధ్వర్యంలో ఇవాళ పార్వతీపురం గ్రామంలో భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం చేస్తూ ప్రజలకు టిడిపి పథకాలు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో రాజంపేట నుండి బరిలో దిగుతున్న బత్యాల గారికి వోట్ వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న పార్టీ శ్రేణులు ...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్ ,పార్వతీపురం టిడిపి బూత్ కన్వీనర్ ఉప్పల రామకృష్ణ, మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర తెలుగు యువత నాయకుడు మామిళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని కలిసిన టీటీడీ చీఫ్ పిఆర్ఓ తలారి రవి



జనవరి 10 (తరణంవిలేకరి)టీటీడీ చీఫ్ – పీఆర్వోగా తనకు పదోన్నతి లభించిన సందర్భంగా తలారి రవి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ పరిపాలనా భవనంలో చీఫ్ పీఆర్వోగా నూతన బాధ్యతలను చేపట్టిన అనంతరం తలారి పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద భూమన కరుణాకర రెడ్డిని కృతజ్ఞతా పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. టీటీడీ చీఫ్ పీఆర్వో గా భాధ్యతలు చేపట్టిన రవిని భూమన కరుణాకర రెడ్డి అభినందించారు. కాగా, 15 ఏళ్ల కిందట భూమన కరుణాకర రెడ్డి టీటీడీ చైర్మన్ గా కొనసాగుతున్న కాలంలో పీఆర్వోగా బాధ్యతలు చేపట్టిన తనకు...మళ్లీ భూమన కరుణాకర రెడ్డి చైర్మన్ గా ఉన్న సమయంలో చీఫ్ పీఆర్వోగా పదోన్నతి లభించడం చాలా సంతోషంగా ఉందని రవి తెలిపారు.

# వాహనదారులకు గుడ్ న్యూస్..ట్రాఫిక్ చలాన్ల గడువు పెంపు

శేరిలింగంపల్లి, జనవరి 10 (తరణం ప్రతినిధి): తెలంగాణలోని పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన డిస్కౌంట్ ఆఫర్ గడువు నేటితో ముగియనున్నది, గత డిసెంబర్ 26 నుంచి పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా 3.59 కోట్ల పెండింగ్ చలాన్లు ఉండగా ఇప్పటి వరకు 1.14 కోట్ల చలాన్లు క్లియర్ అయినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం ఇప్పటి వరకు 100.5 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి రాగా అత్యధికంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ ల పరిధిలో 66.57 లక్షల చలాన్లు క్లియర్ కాకా వీటి ద్వారా 57.53 కోట్ల రాబడి వచ్చింది.ఇంకా 2.45 కోట్లు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు ఎక్కువ మంది వాహనదారులు ఈ–చలాన్ సైట్ ఓపెన్ చేయడంతో సర్వర్పై ఒత్తిడి పెరిగింది. సర్వర్ సమస్య తలెత్తడంతో చలాన్లు కట్టేందుకు ఎక్కవ సమయం పడుతోంది, దీంతో ఈ గడువును పొడిగించాలని వాహనదారులు కోరుతున్నారు. దీంతో ఈ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం 2022 లో మార్చి 1 నుంచి 31 వరకు రాయితీ కల్పించింది. ఆ తర్వాత మరో 15 రోజుల పాటు చలాన్లపై గడువు పొడిగించింది.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.